




• సిద్ధమైన సభా ప్రాంగణం

సీఆర్‌డీఏ భవనం రెడీ!



రాజధానిలో తొలి శాశ్వత భవనంగా రికార్డు

విజయదశమికి ప్రారంభం?

కార్పొరేట్ కార్యాలయాలను తలదన్నేలా ఏపీ సీఆర్‌డీఏ ప్రధాన కార్యాలయ భవనం అత్యద్భుతంగా రూపు దిద్దుకుంది. రాజధాని అమరావతిలో తొలి శాశ్వత భవనంగా చరిత్ర కెక్కనుంది. ఇంటీరియర్ పనులను పూర్తి చేసుకున్న ఈ భవనం ఆరుబయటి మెరుగులను మాత్రమే అద్దుకోవాల్సి ఉంది. ఈ పనులన వారం రోజుల్లో పూర్తిచేసి విజయదశమికి ప్రారంభించేందుకు సీఆర్‌డీఏ సన్నద్ధమవుతోంది.

(మంగళగిరి, ఆంధ్రజ్యోతి)

రాయపూడి సమీపాన ఎమ్మెల్యే క్వార్టర్స్‌కు ముందు వైపు.. సీడ్ యాక్సిస్ రోడ్డుకు దక్షిణంగా సీఆర్‌డీఏ ప్రధాన కార్యాలయ భవనాన్ని నిర్మిస్తున్న సంగతి తెలిసిందే. ఆగస్టు 15 న ఈ భవనాన్ని ప్రారంభించాలని అనుకున్నప్పటికీ.. పనులు పూర్తికాకపోవడంతో అది సాధ్యం కాలేదు. రూ.240 కోట్ల వ్యయంతో జీ+7గా నిర్మిస్తున్నారు. కొద్ది నెలల కిందటే సివిల్ పనులన్నీ పూర్తయినప్పటికీ.. ఇంటీరియర్, ఎలివేషన్ వర్కులకు సమయం పడుతూ వచ్చింది. ప్రస్తుతానికి 98 శాతం పనులు పూర్తయినట్టు భావించాలి.

జాప్యంతో పెరిగిన ఖర్చు!

రాజధాని నిర్మాణ బాధ్యతల్లో సింహభాగాన్ని సీఆర్‌డీఏ తలకెత్తుకుంది. ఆ బాధ్యతలను మరింత సమర్థంగా నిర్వహించేందుకు అమరావతిలోనే తన శాశ్వత భవనాన్ని ఏర్పాటు చేసుకోవాలని

(మిగతా 10వ పేజీలో)

స్పెషల్ ఎట్రాక్షన్‌గా టెర్రస్

భవనం టెర్రస్ మీద మూడు రకాల ప్రత్యేక లేయర్స్‌తో కూడిన రూఫ్‌ను చాలా పటిష్టంగా ఏర్పాటు చేశారు. కాంక్రీటు శ్లాబ్‌పై ప్రైమర్, పాలి యూరియా, 270ఏ కెమికల్ (జియో టెక్స్‌టైల్ క్లాత్) వేసి దానిపైన మూడంగుళాల ఎత్తులో మళ్లీ స్క్రేడ్ కాంక్రీట్ వేసి, టైల్స్ అతికించారు. టెర్రస్‌లో ఫుడ్ కోర్టు, జిమ్, రెండు వాష్ రూంలు, మెడిటేషన్ సెంటర్, సోలార్ విద్యుత్ కోసం ప్రత్యేక ప్యానల్స్ ఏర్పాటు చేశారు.



సార్లు.. సంబరం

• వెలగపూడి సచివాలయం వద్ద డీఎస్సీ సభ
• హాజరుకానున్న ముఖ్యమంత్రి చంద్రబాబు



అధికారులకు ఆదేశాలిస్తున్న ఐజీ త్రిపాఠి, ఎస్పీ వకుల్ జిందాల్

పటిష్ఠ బందోబస్తు : ఐజీ

డీఎస్సీ సభకు పటిష్టంగా బందోబస్తు ఏర్పాట్లు చేసినట్లు ఐజీ సర్వశ్రేష్ఠత్రిపాఠి తెలిపారు. అధికారులకు బందోబస్తు నిర్వహణ గురించి ఐజీ తుళ్లూరు ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్లో దిశానిర్దేశం చేశారు. వీవీఐపీ, వీఐపీ, డీఎస్సీ అభ్యర్థులకు కేటాయించిన మార్గాల్లో వారిని అనుమతించాలని చెప్పారు. ఎక్కడా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా జాగ్రత్త వహించాలన్నారు. వేదిక వద్ద విధులు నిర్వహించే వారు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా చూడాలన్నారు. ఈ సమావేశంలో ప్రకాశం జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు, ఏఎస్పీలు రమణమూర్తి, రవికుమార్, సుప్రజ, హనుమంతు, తుళ్లూరు డీఎస్పీ మురళీకృష్ణ, ఎస్పీ సీఐ అశహరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నేడు నియామకపత్రాల పంపిణీ

• వివిధ జిల్లాల నుంచి తరలివచ్చిన అభ్యర్థులు
• గుంటూరు, నరసరావుపేటలోని కేంద్రాల్లో బస ఏర్పాటు
• గుర్తింపు కార్డులు పంపిణీ చేసిన విద్యాశాఖ అధికారులు

తుళ్లూరు (వెలగపూడి), నరసరావుపేట, గుంటూరు(విద్య), సెప్టెంబరు 24 (ఆంధ్రజ్యోతి): ఉపాధ్యాయులుగా ఎంపికైన వారు ఉత్సాహంగా ఉండగా వారిని మరింత సంతోష పరుస్తూ నియామకపత్రాల పంపిణీకి ప్రభుత్వం భారీగా ఏర్పాట్లు చేసింది. గురువారం రాజధాని అమరావతి పరిధిలోని వెలగపూడి సచివాలయ సమీపంలో డీఎస్సీ సభకు అధికారులు సర్వం సిద్ధం చేశారు. గురువారం మధ్యాహ్నం 2 గంటలకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్రవ్యాప్తంగా ఎంపికైన డీఎస్సీ అభ్యర్థులకు నియామక పత్రాలు అందచేయనున్నారు. ఇందుకు సంబంధించిన కార్యక్రమం, బహిరంగ సభకు అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. ఐజీ సర్వశ్రేష్ఠ త్రిపాఠి, గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ బుధవారం సభా ప్రాంగణం వద్ద ఏర్పాట్లను పరిశీలించారు. కాగా ముఖ్యమంత్రి నుంచి ఉపాధ్యాయ నియామక పత్రాలు అందుకునేందుకు మెగా డీఎస్సీలో ఎంపికైన అభ్యర్థులు వివిధ ప్రాంతాల నుంచి బుధవారం సాయంత్రానికి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన బస్సుల్లో గుంటూరు, నరసరావుపేట తదితర ప్రాంతాలకు తరలి వచ్చారు. ఎక్కడికక్కడ విద్యాశాఖ అధికారులు వారి బసతో పాటు డీఎస్సీ సభకు సంబంధించి గుర్తింపు కార్డులను పంపిణీ చేశారు. ఉమ్మడి గుంటూరు జిల్లా నుంచి ఉపాధ్యాయ అభ్యర్థులు, వారి కుటుంబ సభ్యులను వెలగపూడికి తరలించేందుకు 71 బస్సులు ఏర్పాటు చేశారు. గుంటూరు పొన్నూరు రోడ్డులోని ఆంధ్రా ముస్లిం కళాశాలలో ఏర్పాటు చేసిన కేంద్రంలో జోన్-3 (గుంటూరు, ప్రకాశం, నెల్లూరు) పరిధిలో ఎంపికైన అభ్యర్థులకు బుధవారం గుర్తింపు కార్డులు అందజేసినట్లు డీఈవో రేణుక తెలిపారు. కాగా ఇక్కడి నుంచి డీఎస్సీ అభ్యర్థులు, వారి కుటుంబసభ్యులతో కూడిన బస్సులు గురువారం ఉదయం 7 గంటలకు బయలుదేరతాయన్నారు. ఉదయం 11 గంటల నుంచి ప్రారంభమైన గుర్తింపు కార్డుల పంపిణీ ప్రక్రియ సాయంత్రం వరకు కొనసాగింది. ఇక్కడ ఏర్పాట్లను ప్రత్యేక

(మిగతా 10వ పేజీలో)



కర్నూలు జిల్లా నుంచి నరసరావుపేటలోని ఎస్ఎస్ఎన్ కళాశాల వసతి గృహానికి చేరుకున్న ఉపాధ్యాయులు, కుటుంబ సభ్యులు



నరసరావుపేట శ్రీ శృంగేరి శంకర మఠం దేవాలయంలో శారదా దేవి అమ్మవారికి కౌమారి అలంకారం

వైభవోపేతం..దేవి అలంకారం

నరసరావుపేట, సెప్టెంబరు 24 (ఆంధ్రజ్యోతి) : నరసరావుపేటలోని దేవాలయాల్లో దసరా ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. అమ్మవారికి విశేష అలంకరాలు చేస్తున్నారు. భక్తులు పెద్ద ఎత్తున ఆలయాలకు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజల్లో పాల్గొంటున్నారు. పాతూరులోని శ్రీ గంగాపార్వతి సమేత భీమలింగేశ్వరస్వామి దేవాలయంలో బుధవారం అమ్మవారికి వైష్ణవి అలంకారం చేశారు. శ్రీశృంగేరి శంకరమఠంలో శారదా దేవి అమ్మవారికి కౌమారి అలంకారం చేశారు. బాలయ్య నగర్‌లోని శ్రీ కళ్యాణ సుందరేశ్వరస్వామి దేవాలయంలో పార్వతీ అమ్మవారికి అన్నపూర్ణ అలంకారం చేశారు. సత్తెనపల్లి రోడ్డులోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవస్థానంలో అమ్మవారికి కౌమారి అలకంకారం చేశారు. పాతూరు, రామిరెడ్డిపేటలోని శ్రీ చౌడేశ్వరి దేవాలయాలు, నవోదయ నగర్, ప్రధాన రహదారిలోని మహాలక్ష్మీ చెట్లు వద్ద దసరా ఉత్సవాలను నిర్వహిస్తున్నారు.

ఓపెన్ స్కూల్ దరఖాస్తు గడువు పొడిగింపు

- డీఈఓఎల్.చంద్రకళ

నరసరావుపేట టౌన్, సెప్టెంబరు 24 (ఆంధ్రజ్యోతి): ఏపీ ఓపెన్ స్కూల్-2025-26 ప్రవేశ గడువు పొడిగించినట్లు డీఈవో ఎల్.చంద్రకళ బుధవారం తెలిపారు. పదవ తరగతి, ఇంటర్మీడియ అడ్మిషన్‌కు రూ.200 అపరాధ రుసుంతో అక్టోబరు 31 వరకు దరఖాస్తు చేసకోవచ్చని పేర్కొన్నారు. ఏపీ ఓపెన్ స్కూల్ వెబ్ సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని చెప్పారు. పదో తరగతి ప్రవేశానికి 14 ఏళ్లు నిండిన అభ్యర్థులు రికార్డ్ షీట్ లేదా టీసీ, కుల ధ్రువీకరణ, బ్యాంక్ పాస్ బుక్, తమది, తల్లిదండ్రుల ఆధార్ వివరాలు, దివ్యాంగులు వైద్య ధ్రువీకరణ పత్రం ఇవ్వాలని తెలిపారు. ఎటువంటి విద్యార్హత లేకున్నా జనన ధ్రువీకరణ పత్రంతో పాటు స్వీయ ధ్రువీకరణ ప్రతం ఇచ్చి. నేరుగా పదో తరగతిలో అడ్మిషన్ పొందవచ్చని పేర్కొన్నారు. ఇంటర్మీడియట్ ప్రవేశానికి విద్యార్థులు 10వ తరగతి ఉత్తీర్ణత సాధించి ఉండాలన్నారు. పదో తరగతి ఉత్తీర్ణత సర్టిఫికేట్. ఇతర ధ్రువ పత్రాలు సమర్పించాలని డీఈఓ తెలిపారు.

ఎట్టకేలకు.. సీసీబీ నిర్మాణ పనులు ప్రారంభం

• మూడు నెలల క్రితం టెండర్ ఖరారు
• శంకుస్థాపనకు ముహూర్తం కుదరక జాప్యం

(నరసరావుపేట, ఆంధ్రజ్యోతి)

నరసరావుపేట ఏరియా ఆస్పత్రిలో క్రిటికల్ కేర్ బ్లాక్(సీసీబీ) భవన నిర్మాణ పనులు ఎట్టకేలకు ప్రారంభమయ్యాయి. ఈ బ్లాక్ నిర్మాణానికి ఆది నుంచి అడ్డంకులు ఎదురవుతూనే ఉన్నాయి. పోలీసు శాఖతో ఏర్పడిన స్థల వివాదంతో టెండరు నిర్వహణలో ఏడాది పాటు జాప్యం జరిగింది. పోలీసు శాఖ స్థలం వదిలేయడంతో జూన్‌లో టెండర్ ప్రక్రియను పూర్తి చేశారు. శంకుస్థాపనకు ముహూర్తం పేరుతో మూడు నెలలుగా పనులు నిలిచిపోయాయి. భవన నిర్మాణం కాల వ్యవధి తక్కు వగా ఉండటంతో కాంట్రాక్టరు రెండు రోజుల క్రితం పనులు ప్రారంభించారు.



ప్రధాన మంత్రి ఆయుష్మాన్ భారత్ హెల్త్ ఇన్‌ఫ్రా మిషన్ కింద సీసీబీకి రూ.18.09 కోట్లు నిధులు విడుదలయ్యాయి. వ్యయంలో 12.59 శాతం తక్కువకు టెండర్ దాఖలైంది. 200 వంద పడకల సామర్థ్యం ఉన్న ఏరియా ఆస్పత్రిలో క్రిటికల్ కేర్ బ్లాక్‌కు 75 పడకలు కేటాయించారు. సీసీబీలో ఐసీయూ, ఐసోలేషన్ వార్డులు, ఓటీ, లాబర్.. డెలివరీ, రికవరీ గదులు(ఎల్‌డీఆర్స్) ఉంటాయి. 6,375 చదరపు మీటర్ల వైశాల్యంలో నిర్మిస్తున్నారు. భవన నిర్మాణం, బెడ్‌లు, అత్యాధునిక వైద్య పరికరాలను కేంద్ర ప్రభుత్వం సమకూరుస్తుంది. నిర్వహణ ప్రభుత్వం చూస్తుంది. పరికరాలకు రూ.11.40 కోట్లు ఖర్చు అవుతుంది. వైద్యులు, సిబ్బంది, నిర్వహణకు ఏడాదికి రూ.5.54 కోట్లు ఖర్చవు తుందని అంచనా వేశారు. క్రిటికల్ కేర్‌బ్లాక్ ఏర్పాటు జిల్లా పేదల ఆరోగ్యానికి సంరక్షగా నిలువనుంది.

సూర్యఘర్‌తో.. విద్యుత్ బిల్లుల ఆదా

• 83,630 దరఖాస్తులు.. 6864 ఇళ్లకు సోలార్ ఏర్పాటు
• పిడుగురాళ్లలో ప్యానళ్ల పరిశీలనలో ట్రాన్స్‌కో ఎస్ఈ విజయకుమార్

పిడుగురాళ్ల, సెప్టెంబరు 24 (ఆంధ్రజ్యోతి): సూర్యఘర్ పథకం ద్వారా సోలార్ వినియోగంతో వినియోగదారులు విద్యుత్ బిల్లులను ఆదా చేసుకోవచ్చని ట్రాన్స్‌కో ఎస్ఈ విజయకుమార్ తెలిపారు. బుధవారం పిడుగురాళ్లలో యక్కల నీలిమ ఇంటిపై ఏర్పాటు చేసిన సోలార్ విద్యుత్ ప్యానళ్లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా సోలార్‌తో విద్యుత్‌ను ఏ విధంగా ఆదా చేసుకోవచ్చునే అంశాన్ని ఇంటి యజమానులకు ఆయన వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లాలో సూర్యఘర్ పథకానికి 83,630 మంది దరఖాస్తులు చేసుకోగా 6864 ఇళ్లపై సోలార్ ప్యానళ్లను ఏర్పాటు చేశామన్నారు. మూడు కిలో వాట్లకు రూ.78 వేలు, రెండు కిలో వాట్లకు రూ.60 వేలు, ఒక కిలో వాట్స్‌కు రూ.30 వేలు రాయితీ వస్తుందన్నారు. ఈ పథకానికి బ్యాంకులు రుణం ఇస్తున్నాయని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో మాచర్ల, పిడుగు రాళ్ల డీఈలు శింగయ్య, సురేష్‌బాబు, ఏఈ పోతురాజు, వెంకయ్య పాల్గొన్నారు.



పిడుగురాళ్లలో సోలార్ ప్యానల్స్‌ను పరిశీలిస్తున్న ట్రాన్స్‌కో ఎస్ఈ విజయకుమార్

అన్ని నియోజక వర్గాల్లో మోడల్ లైబ్రరీలు

నరసరావుపేట టౌన్, సెప్టెంబరు 24 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో అన్ని నియోజక వర్గాల్లో మోడల్ లైబ్రరీల నిర్మాణానికి శాసనసభ ఆమోదం తెలిపిందని గ్రంథాలయ పరిషత్ రాష్ట్ర చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు తెలిపారు. జిల్లాలోని 17 గ్రంథాలయ ఉద్యోగులకు శివశ్రీ చారిటబుల్ ట్రస్ట్, బెంగళూరు శిక్షణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నరసరావుపేట శాఖా గ్రంథాలయంలో బుధవారం స్మార్ట్‌ఫోన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం నిర్ల క్ష్యంగా వ్యవహరించడం వల్ల గ్రంథాలయ వ్యవస్థ ఇబ్బందులకు గురైందన్నారు. కూటమి ప్రభుత్వం గ్రం థాలయాల ప్రక్షాళనకు అడుగులు వేసిందన్నారు. కార్య క్రమంలో పరిషత్ కమిటీ డైరెక్టర్ ఎం పద్మజ, కార్యదర్శి వంకదారి సుబ్బరత్నమ్మ, అధికారి యడ్లపాటి రాధ, ఫౌండేషన్ ప్రతినిధులు కార్తీక్, బుచ్చిబాబు, తదితరులు పాల్గొన్నారు.



స్మార్ట్‌ఫోన్లు పంపిణీ చేస్తున్న చైర్మన్ కోటేశ్వరరావు తదితరులు

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

పీహెచ్‌సీల తనిఖీల్లో డీఎంహెచ్‌వో రవికుమార్

గురజాలటౌన్, దుర్గి, మాచవరం, సెప్టెంబరు 24 (ఆంధ్రజ్యోతి): వర్షాల నేపథ్యంలో సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని వైద్యాధికారులను డీఎంహెచ్‌వో రవికుమార్ ఆదేశించారు. గురజాలలో మాడుగుల, దుర్గి, మాచవరం మండలాల పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో బుధవారం ఆయన తనిఖీ చేశారు. ఆయా పీహెచ్‌సీల పరిసరాలను, రికార్డులను, మందుల స్టాక్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దోమల ద్వారా విషజ్వరాల ప్రబలే అవకాశం ఉన్నందున వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలన్నారు. ప్రతి రోజు రోగులు వస్తున్నారు.. ఎన్ని కేసులు నమోదవుతున్నాయని వైద్యాధికారులను అడిగి తెలుసుకున్నారు. డ్రైడే సిబ్బంది ప్రతి ఇంటికి వెళ్లి జ్వర సంబంధమైన సర్వేలను నిర్వహించాలన్నారు. స్వస్థ నారీ - స్వశక్తి అభియాన్ కార్యక్రమంలో భాగంగా వైద్య శిబిరాలు నిర్వహించి మహిళలకు వైద్య సేవలందించాలన్నారు. ప్రజలు శుభ్రత పాటించేలా చైతన్యవంతం చేయాలన్నారు. జ్వరం, తలనొప్పి, దగ్గు, జలుబు, చర్మంపై దద్దుర్లు, ఇతర లక్షణాలు కన్పించిన వెంటనే సమీపంలోని పీహెచ్‌సీని సంప్రదించాలని సూచించారు. ఈ తనిఖీల్లో డీఐవో హనుమకుమార్, వైద్యాధికారులు బిందుమాధవి పెదసైదులు, భానుప్రకాష్ ప్రసాదు, అన్వేష్, బీ రవి తదితరులు ఉన్నారు.



సిబ్బందికి సూచనలు చేస్తున్న డీఎంహెచ్‌వో రవికుమార్

ఐటీఐలో చేరేందుకు దరఖాస్తుల ఆహ్వానం
కొనసాగుతున్న జాతీయ చెస్ చాంపియన్ షిప్
సాగర్‌లో 26 క్రస్ట్‌గేట్ల ద్వారా నీటి విడుదల
బావను చంపిన బావ మరిది
8లో..

కొనసాగుతున్న జాతీయ చెస్ చాంపియన్‌షిప్



పోటీల్లో పాల్గొన్న క్రీడాకారులు


గుంటూరు(విద్య), సెప్టెంబరు 24 (ఆంధ్రజ్యోతి): స్థానిక వడ్లమూడిలోని విజ్ఞాన్ విశ్వవిద్యాలయంలో 62వ జాతీయ చెస్ చాంపియన్‌షిప్ పోటీలు హోరాహోరీగా కొనసాగుతున్నాయి. బుధవారం జరిగిన మూడో రౌండ్ పోటీలలో సంచలన ఫలితాలు నమోదయ్యాయి. తమిళనాడుకు చెందిన టాప్ సీడ్ వీ. ఇనియన్‌తో జరిగిన ఆటను మహారాష్ట్ర ఆటగాడు దిలీప్ భోయిర్ డ్రాగా ముగించగా.. రైల్వే ఆటగాడు జీఎం నయంతన్ దాసును 12 ఏళ్ల ఆంధ్ర ఆటగాడు అందమాల హేమల్ వర్షన్ ఓడించి సంచలనం సృష్టించాడు. మూడో రౌండ్ ముగిసే సరికి 27 మంది ఆటగాళ్లు చెరో మూడు పాయింట్లతో ఉన్నారని ఆంధ్రప్రదేశ్ చెస్ అసోసియేషన్ కార్యదర్శి కే జగదీష్ వెల్లడించారు.

బస్టాండ్‌లో సొమ్మసిల్లి పడిపోయిన కండక్టర్

● సకాలంలో వైద్యం అందించడంతో తప్పిన ప్రమాదం

వినుకొండటౌన్, సెప్టెంబరు 24 (ఆంధ్రజ్యోతి): వినుకొండ ఆర్టీసీ బస్టాండ్ ఓ కండక్టర్ సొమ్మసిల్లి పడిపోయారు. అధికారులు, తోటి సిబ్బంది సకాలంలో స్పందించి ఆయనకు వైద్యం అందించడంతో ప్రమాదం నుంచి బయటపడ్డారు. వినుకొండ బస్టాండ్‌లో కండక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న వీరయ్య నైట్ ఔట్ ఒంగోలు డ్యూటీ చేసి మరుసటి రోజు ఉదయం దొండపాడు వెళ్లేందుకు సిద్ధమయ్యారు. అయితే కంట్రోల్ పాయింట్ వద్ద సొమ్మసిల్లి పడిపోయారు. వెంటనే యూనియన్ నాయకుల సాయంతో ఆర్టీసీ డీఎం నాగేశ్వరరావు వినుకొండ ప్రభుత్వాసుపత్రికి తరలించి చికిత్స అందించడంతో కోలుకున్నారు. వీరయ్య గుండెకు సంబంధించిన వ్యాధితో బాధపడుతుండడాన్ని గుర్తించిన వైద్యులు మెరుగైన చికిత్స నిమిత్తం గుంటూరుకు తరలించారు.

సాగర్‌లో 26 క్రస్ట్‌గేట్ల ద్వారా నీటి విడుదల



26 క్రస్ట్‌గేట్ల ద్వారా విడుదలవుతున్న నీరు

విజయపురిసౌత్, సెప్టెంబరు 24 (ఆంధ్రజ్యోతి): ఎగువన ఉన్న శ్రీశైలం ప్రాజెక్టు నుంచి నాగార్జున సాగర్ ప్రాజెక్ట్‌కు వరద నీరు వస్తుండడంతో ప్రాజెక్టు అధికారులు బుధవారం 26 క్రస్ట్‌గేట్ల ద్వారా దిగువకు నీటిని విడుదల చేశారు. కాగా, సాగర్ జలాశయ నీటిమట్టం ప్రస్తుతం 586.60 అడుగులుగా ఉంది. ఇది 303.43 టీఎంసీలకు సమానం. కుడి కాలువ ద్వారా 9,019 క్యూసెక్కులు, ఎడమ కాలువ ద్వారా 2,765 క్యూసెక్కులు, ప్రధాన జల విద్యుత్ కేంద్రం ద్వారా 32,886 క్యూసెక్కులు, క్రస్ట్‌గేట్ల ద్వారా 3,20,046 క్యూసెక్కులు, ఎస్ఎల్‌బీసీ ద్వారా 1800, ఎల్ఎల్‌సీ ద్వారా 300 క్యూసెక్కులు, మొత్తంగా ఔట్‌ఫ్లోగా 3,66,816 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. శ్రీశైలం నుంచి నాగార్జున సాగర్‌కు 3,66,816 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతోంది.

టెయిల్‌పాండ్ నుంచి 3,64,746 క్యూసెక్కుల నీటి విడుదల

రెంటచింతల, సెప్టెంబరు 24 (ఆంధ్రజ్యోతి): సత్రశాలలోని నాగార్జునసాగర్ టెయిల్‌పాండ్ విద్యుత్ ప్రాజెక్టు నుంచి పులిచింతలకు 3,64,746 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నట్లు ప్రాజెక్టు ఎస్ఈ కె.వెంకటరమణ, ఈఈలు సుబ్రహ్మణ్యం, గిరిబాబు తెలిపారు. ఎగువన ఉన్న సాగర్ నుంచి 3,52,810 క్యూసెక్కుల నీరు ఇన్‌ఫ్లోగా వస్తోందని చెప్పారు. రిజర్వాయర్‌లో 74.48 మీటర్ల మేర నీరుండగా ఇది 6.5910 టీఎంసీలకు సమానమన్నారు. భారీగా వరద నీరు వస్తుండడంతో విద్యుదుత్పత్తిని నిలిపి వేసినట్లు చెప్పారు.



16 గేట్ల ద్వారా విడుదలవుతున్న నీరు

పులిచింతల సమాచారం

అచ్చంపేట, సెప్టెంబరు 24 (ఆంధ్రజ్యోతి): పులిచింతల ప్రాజెక్టులో బుధవారం 34.67 టీఎంసీల నీటి నిల్వ ఉన్నట్లు పులిచింతల ప్రాజెక్టు ఏఈ రాజు తెలిపారు. ఎగువ నుంచి 3,68,435 క్యూసెక్కుల నీరు ప్రాజెక్టుకు చేరుతుంది. పవర్ జనరేషన్ ద్వారా 16,600 క్యూసెక్కులు, లీకుల ద్వారా నాలుగు వందల క్యూసెక్కులు, 12 గేట్ల ద్వారా 3,65,670 క్యూసెక్కులు, మొత్తం 3,82,670 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.

దుగ్గిరాల యార్డులో పసుపు ధరలు

దుగ్గిరాల, సెప్టెంబరు 24 (ఆంధ్రజ్యోతి): స్థానిక పసుపు మార్కెట్ యార్డులో బుధవారం జరిగిన వేలంలో 453 బస్తాల పసుపును రైతులు వ్యాపారులకు విక్రయించారు. కొమ్ములు క్వింటాల్‌కు కనిష్ఠ ధర రూ.10,000, గరిష్ఠ ధర రూ.10,560, మోడల్ ధర రూ.10,560 పలికాయి. కాయ క్వింటాల్‌కు కనిష్ఠ ధర రూ.9,025, గరిష్ఠ ధర రూ.10,200, మోడల్ ధర రూ.10,200 పలికాయి.

పశ్చిమ డెల్టాకు 4,513 క్యూసెక్కుల నీరు

దుగ్గిరాల, సెప్టెంబరు 24 (ఆంధ్రజ్యోతి): విజయవాడ ప్రకాశం బ్యారేజి నుంచి పశ్చిమ డెల్టాకు 4,513 క్యూసెక్కు నీటిని బుధవారం విడుదల చేశారు. ప్రస్తుతం బ్యారేజి వద్ద 12.9 అడుగుల నీటిమట్టం ఉండగా దిగువకు 4,38,288 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. దుగ్గిరాల సబ్ డివిజన్ నుంచి రేపల్లెకాల్వకు 1,513 క్యూసెక్కులు, తూర్పుకాల్వకు 415 క్యూసెక్కులు, పశ్చిమకాల్వకు 237 క్యూసెక్కులు, నిజాంపట్నం కాల్వకు 423 క్యూసెక్కులు, కొమ్మమూరు కాల్వకు 2,140 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు.

ప్రకాశం బ్యారేజి వద్ద భారీగా వరద ఉధృతి

● కొనసాగుతున్న మొదటి ప్రమాద హెచ్చరిక

తాడేపల్లి టౌన్, సెప్టెంబరు 24 (ఆంధ్రజ్యోతి): ఎగువ ప్రాజెక్టుల నుంచి నీటిని భారీగా విడుదల చేయడంతో ప్రకాశం బ్యారేజి వద్ద వరద ఉధృతి కొనసాగుతోంది. ఎగువన వున్న పులిచింతల ప్రాజెక్టుతోపాటు మున్నేరు, వెలగలేరు, కీసర తదితర ప్రధాన వాగుల నుంచి 4 లక్షల 55 వేల 693 క్యూసెక్కుల వరద నీరు ప్రకాశం బ్యారేజి రిజర్వాయర్‌కు వచ్చి చేరుతుంది. వరద ఉధృతి 4 లక్షల క్యూసెక్కులు దాటడంతో మొదటి ప్రమాద హెచ్చరికను జారీ చేశారు. బ్యారేజి రిజర్వాయర్‌లో 12 అడుగుల నీటిమట్టం కొనసాగుతుండగా మొత్తం 70 గేట్లను ఎత్తి దిగువకు 4 లక్షల 43 వేల 808 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నట్టు ఇరిగేషన్ జేఈ రాజేశ్ తెలిపారు. అలాగే తూర్పు డెల్టా కాలువకు 7,372 క్యూసెక్కులు, పశ్చిమ డెల్టాకు 4,513 క్యూసెక్కులు వదులుతుండగా, గుంటూరు చానల్‌కు నీటి విడుదలను నిలిపివేశారు. ప్రకాశం బ్యారేజికి వరద ఉధృతి భారీగా పెరుగుతుండడంతో దిగువ నదీతీర ప్రాంతాల వాసులు, లంకభూముల రైతులు, మత్స్యకారులు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరించారు.



ప్రకాశం బ్యారేజి దిగువకు ఉధృతంగా ప్రవహిస్తున్న వరదనీరు

బీసీల సమస్యలపై సమరశీల పోరాటాలు: కేసన శంకరరావు



నూతన సభ్యులకు నియామక పత్రాలు అందజేసిన కేసన శంకరరావు

మంగళగిరి, సెప్టెంబరు 24 (ఆంధ్రజ్యోతి): దేశవ్యాప్తంగా బీసీ వర్గాలు ఎదుర్కొంటున్న సమస్యలపై సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేసన శంకరరావు పిలుపునిచ్చారు. మంగళగిరిలోని రాష్ట్ర కార్యాలయంలో బుధవారం బాపట్ల జిల్లాకు చెందిన పలువురు నేతలు బీసీ సంక్షేమ సంఘంలో చేరారు. ఈ సందర్భంగా శంకరరావు మాట్లాడుతూ, బీసీ వర్గాల ప్రజలను ఐక్యం చేసి వారి అవసరాలు, ఆకాంక్షలకు అనుగుణంగా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో అనేక పోరాటాలు చేసి ఎన్నో విజయాలను సాధించామని గుర్తుచేశారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానం మేరకు బీసీలకు ప్రత్యేక రక్షణ చట్టం తేవాలని, చట్టసభలు, స్థానిక సంస్థల్లో బీసీలకు జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు కుమ్మర క్రాంతికుమార్, యువజన విభాగం అధ్యక్షుడు పారేపల్లి మహేశ్, బాపట్ల జిల్లా అధ్యక్షుడు పచ్చబట్ల గంగరాజు, నేతలు తిరువీధుల కిరణ్, ధనుంజయ్, పీ.శివకుమార్, విన్నకోట జగదీశ్, గోసాల శ్రీను, చెన్ను పోతురాజు, పులిమి జానకిరామయ్య, జగ్గారపు పాపారావు తదితరులు పాల్గొన్నారు.

పోలీసుల అదుపులో ద్విచక్ర వాహన దొంగలు



నిందితుల వివరాలు వెల్లడిస్తున్న సీఐ శ్రీనివాసరావు, ఎస్ఐ వెంకట్

మంగళగిరి సిటీ, సెప్టెంబరు 24 (ఆంధ్రజ్యోతి): చెడు వ్యసనాలకు బానిసలుగా మారిన నలుగురు యువకులు బైకు చోరీలకు పాల్పడుతూ పోలీసుల చేతికి చిక్కారు. తుళ్లూరు గ్రామానికి చెందిన లేళ్ల పవన్ తేజ, తేజావత్ ప్రకాశ్, పెడల అంకమ్మరాజు, ఉద్దండరాయునిపాలెం గ్రామానికి చెందిన రౌడీషీటర్ ఇసుకపల్లి కీర్తి రాజు, మరో ముగ్గురు బాలురను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పవన్ తేజ, ప్రకాశ్, ఇద్దరు మైనర్ బాలురు కలిసి ద్విచక్ర వాహనాలను దొంగిలించి, నెంబర్ ప్లేట్లు మార్చి అమ్ముకుంటూ సొమ్ము చేసుకుంటున్నారు. ఆత్మకూరు, నవులూరు, నిడమర్రు, చినకాకాని, ఎర్రబాలెం గ్రామాల్లో లాక్ చేసి ఉన్న పది మోటారు సైకిళ్లను చోరీ చేశారు. వీరి వద్ద నుంచి అంకమ్మరాజు, కీర్తిరాజు, మరో బాలుడు బైకులను కొనుగోలు చేశారు. నవులూరు గ్రామానికి చెందిన మర్రి దుర్గానాగమల్లేశ్వరరావుతోపాటు మరో ఆరుగురు బాధితుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేపట్టిన పోలీసులు బైకులు చోరీ చేసిన నిందితులతోపాటు కొనుగోలు చేసి వారిని కూడా అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి పది బైకులను స్వాధీనం చేసుకున్నట్టు సీఐ శ్రీనివాసరావు తెలిపారు. ఈ సమావేశంలో రూరల్ ఎస్సై సీహెచ్ వెంకట్, హెడ్ కానిస్టేబుల్ అంకమ్మరావు, ఏఎస్సై రత్నరాజు తదితరులు పాల్గొన్నారు.

పీ-ఫోర్‌లో ప్రవాసాంధ్రులు భాగస్వాములు కావాలి

● టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ కోడెల శివరాం



ఎన్టీఆర్, కోడెల శివప్రసాద్ చిత్రపటాలకు నివాళులర్పిస్తున్న కోడెల శివరాం, ప్రవాసాంధ్రులు

గుంటూరు (తూర్పు), సెప్టెంబరు 24 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో పేదరికాన్ని నిర్మూలించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన పీ-ఫోర్ కార్యక్రమంలో ప్రవాసాంధ్రులు భాగస్వాములు కావాలని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ కోడెల శివరాం కోరారు. అమెరికాలోని టెక్సాస్ రాష్ట్రంలో డలాస్ నగరంలో ఆయన పర్యటించి, మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమంలో పాల్గొన్నారు. తొలుత కోడెల శివప్రసాద్, ఎన్టీఆర్ చిత్రపటాలకు నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ, చంద్రబాబునాయుడి సమర్థ పాలనలో రాష్ట్రం అభివృద్ధి, సంక్షేమం దిశగా పయనిస్తోందని అన్నారు. ఇటువంటి సమయంలో రాష్ట్రాభివృద్ధికి ప్రవాసాంధ్రులు ముందుకు రావాలని కోడెల శివరాం కోరారు. అనంతరం పలువురు వక్తలు మాట్లాడుతూ, టీడీపీ బలోపేతానికి కోడెల శివప్రసాద్ చేసిన సేవలను గుర్తుచేసుకున్నారు. ముఖ్యంగా బసవతారకం ఇండో క్యాన్సర్ ఆస్పత్రి అభివృద్ధిలో ఆయన చేసిన కృషిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో దర్శి జనసేన ఇంచార్జి గరికపాటి వెంకట్, ఎన్నారై టీడీపీ డలాస్ సభ్యులు వీరు, ధూళిపాళ్ల కృష్ణ, వెంకట్, మాధవరావు, హరేంద్ర, ఉడత శ్రీనివాస్, గాలి నాగేశ్వరావు, కిరణ్ పోతురాజు, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

దసరా బోనస్‌పై రైల్వే ఉద్యోగుల అసంతృప్తి

● పదేళ్లుగా రూ.7 వేల సీలింగ్‌కు పరిమితం ● దీనివల్ల ఒక్కో ఉద్యోగికి రూ. 17,591

గుంటూరు, సెప్టెంబరు 24 (ఆంధ్రజ్యోతి): ఏటా రైల్వేలో నాన్ గజిటెడ్ ర్యాంకు ఉద్యోగులకు దసర పండగకు ముందు కేంద్రప్రభుత్వం ఇచ్చే ప్రొడక్టివిటీ లింక్డ్ బోనస్ (పీఎల్‌బీ)ని ఈ సంవత్సరం కూడా పెంచకపోవడంపై గుంటూరు రైల్వే డివిజన్ వ్యాప్తంగా అసంతృప్తి వ్యక్తమవుతోంది. గుంటూరు రైల్వే డివిజన్ పరిధిలో దాదాపుగా 4,600 మందికి పైగా నాన్ గజిటెడ్ ర్యాంకు ఉద్యోగులు విధులు నిర్వహిస్తున్నారు. ఈ ఏడాది ప్యాసింజర్ టిక్కెట్స్, సరుకు రవాణ, క్యాటరింగ్ కాంట్రాక్టు వంటి వాటి ద్వారా గత సంవత్సరం కంటే ఆదాయం 10 నుంచి 15 శాతానికి పైగా పెరిగింది. ఇతర డివిజన్లలోనూ ఆదాయం ఆశాజనకంగా ఉండటంతో కచ్చితంగా కేంద్రప్రభుత్వం ఈ సంవత్సరం పీఎల్‌బీని పెంచుతుందని ఉద్యోగులు ఆశలు పెట్టుకున్నారు. గత పదేళ్ల నుంచి నెలకు రూ. 7 వేలు సీలింగ్ పెట్టి 78 రోజులకు లెక్కించి రైల్వేశాఖ చెల్లిస్తోంది. పండగ మరో వారం రోజులు ఉందనగా ఇప్పటికే రైల్వే మంత్రిత్వశాఖ నుంచి బోనస్ నగదు విడుదలైంది. ఈ మొత్తాన్ని రెండు, మూడు రోజుల్లోనే ఉద్యోగుల బ్యాంకు ఖాతాల్లో జమ చేసేందుకు అధికారులు ఏర్పాట్లు చేశారు. అయితే దీనిపై ఉద్యోగులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. తాము ఏడాది పొడవునా శ్రమిస్తూ రైల్వేకు ఆదాయం పెంచుతున్నా బోనస్ మాత్రం పెంచడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సింగరేణి కాలరీస్ వంటి బొగ్గు గనుల సంస్థలో దసరా పండగ సందర్భంగా ఒక్కో ఉద్యోగికి రూ.1.25 లక్షలకుపైగా బోనస్ వస్తోందని, రైల్వేలో రూ. 17,951కి మించడం లేదని వాపోయారు. దీర్ఘకాలంగా తాము నెలకు బోనస్ సీలింగ్‌ని రూ. 14 వేలకు పెంచమని కోరుతున్నా రైల్వే శాఖ ఎప్పటికప్పుడు దాట వేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

నెలకు బోనస్ సీలింగ్‌ని రూ.14 వేలు చేయాలి : రమణయ్య, ఎస్‌సీఆర్ఈఎస్ డివిజనల్ సెక్రెటరి

కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన దసరా బోనస్ మాకు ఏ మాత్రం సమ్మతం కాదు. ఎన్నో ఏళ్లుగా బోనస్ పెంచాలని మేము పోరాడుతున్నాం. పదేళ్ల క్రితం నిత్యావసర, గృహోపకరణాల ధరలు, పిల్లల ఫీజులు ఎంత ఉన్నాయి, ఇప్పుడెంత ఉన్నాయి. ఇవేమి పరిగణనలోకి తీసుకోకుండా రైల్వేశాఖ పాత బోనస్‌నే మంజూరు చేస్తూ ఉత్తర్వులు ఇచ్చింది. కేంద్ర ప్రభుత్వం రైల్వే ఉద్యోగులకిచ్చే బోనస్ సీలింగ్‌ని నెలకు రూ.14 వేలు చేయాలి.

టిడ్కో గృహాలపై దృష్టి సారించాలి

● అసెంబ్లీలో ప్రత్తిపాటి పుల్లారావు

చిలకలూరిపేట, సెప్టెంబరు 24 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రవ్యాప్తంగా రూ. కోట్ల వ్యయంతో నిర్మించిన టిడ్కో గృహాలు నిరుపయోగంగా ఉన్నాయని, వాటిపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించాలని చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు బుధవారం అసెంబ్లీలో ప్రశ్నోత్తరాల సమయంలో కోరారు. గతంలో నిర్మించిన గృహాలనే లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోకుంటే, ఇప్పుడు నిర్మించేవి ప్రజలకు ఎంతవరకు ఉపయోగపడతాయో ఆలోచించాలని సూచించారు. 2014-19 మధ్య టీడీపీ ప్రభుత్వంలో నిర్మించిన టిడ్కో గృహాలు నేటికీ నిరుపయోగంగా ఉన్నాయని, అన్ని సౌకర్యాలు కల్పించినా లబ్ధిదారులు వాటిలో నివాసం ఉండటానికి విముఖత చూపుతున్నారని చెప్పారు. గృహాలలో చేరనివారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటే తప్ప ప్రభుత్వ లక్ష్యం నెరవేరేలా లేదన్నారు. నివాస సముదాయాల చుట్టూ రక్షణ కోసం ప్రహరీలు, సమీపంలో శ్మశాన వాటికలు నిర్మించాలన్నారు.

ఐటీఐలో చేరేందుకు దరఖాస్తుల ఆహ్వానం

వినుకొండటౌన్, సెప్టెంబరు 24 (ఆంధ్రజ్యోతి): విఠంరాజుపల్లి బాలాజీ ఐటీఐ కళాశాలలో 2025-26 విద్యా సంవత్సరానికి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ కర్రి వెంకట్ తెలియజేశారు. ఈ నెల 30వ తేదీన జరగబోయే చివరి కౌన్సెలింగ్‌కు దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు తెలియజేశారు. ఆసక్తి గల అభ్యర్థులు ఈ నెల 27వ తేదీ సాయంత్రం 4 గంటలలోపు 10వ తరగతి మార్కుల లిస్టు, ఆధార్ కార్డు జిరాక్స్, పాస్‌పోర్ట్ సైజు ఫోటోలు తీసుకొని కళాశాలలో దరఖాస్తు చేసుకోవాలని చెప్పారు. ఇతర వివరాలకు 9440542030, 8555867782 నంబర్లను సంప్రదించాలన్నారు.

27న వీణా అవార్డ్స్ నాటకోత్సవాలు

● ఆరు రోజులపాటు 18 నాటికల ప్రదర్శన

తెనాలి అర్బన్, సెప్టెంబరు 24 (ఆంధ్రజ్యోతి): వీణా అవార్డ్స్ నాటకోత్సవాలు శనివారం తెనాలి రామకృష్ణ కవి కళాక్షేత్రంలో ప్రారంభం కానున్నాయి. ఆరు రోజుల పాటు జరిగే ఈ నాటకోత్సవాలలో 18 నాటికలను ప్రదర్శించనున్నారు. 27న వెంకటేశ్వర మహత్యం, కాలభైరవ సంహారం, నల్లతాచు నీడలో, 28న కస్తూరి తిలకం, బ్రహ్మరథం, యాగం, భువికోరని భ్రమణం, 29న పుత్రాదిచ్చేత్, అయోధ్య రామయ్య, ఇది ప్రమాదానికి సాంకేతం, నేటి కబంధ హస్తం 30న మోహిని భస్మాసుర, జగదేక సుందరి సామా, అంతా మంచివారే కానీ, క్రతువు, అక్టోబరు 1న ఆదికవి నన్నయ్య బట్టు, సిరికేళి, నాన్న, ఎక్కడో ఏదో, దీపం కింద చీకటి, 2వ తేదీన మమ్మల్ని బతకనివ్వండి నాటికలను ప్రదర్శించనున్నారు.

నలుగురికి పురస్కారాలు

నాటకోత్సవాలలో నలుగురు రంగస్థల ప్రముఖులకు పురస్కారాలు ప్రదానం చేయనున్నారు. రంగస్థల నిర్వాహకులు, గుణ నిర్ణేత, నర్రాజు బాలచంద్రరావుకు ఎ.ఆర్.కృష్ణ జాతీయ రంగస్థల పురస్కారం, రంగస్థల నటుడు, దర్శకుడు నూతనపాటి సాంబయ్యకు వేదగంగోత్రి వరప్రసాద్ రంగస్థల పురస్కారం, పౌరాణిక నటుడు, దర్శకుడు షేక్ సైదులుకు బుర్రా సుబ్రహ్మణ్య శాస్త్రి రంగస్థల పురస్కారం, రంగస్థల నటుడు, రచయిత అయినాల మల్లేశ్వరరావుకు విరించి బిరుదు ప్రదానం చేయనున్నారు. అవార్డ్స్ కమిటీ కళల కాణాచి అధ్యక్షుడు, సినీ రచయిత బుర్రా సాయిమాధవ్, ప్రధాన కార్యదర్శి గోపరాజు విజయ్, కమిటీ సభ్యులు నాటకోత్సవాలకు ఏర్పాట్లు చేస్తున్నారు.

బావను చంపిన బావ మరిది



షేక్ మస్తాన్ (ఫైల్‌ఫొటో)

సత్తెనపల్లి, సెప్టెంబరు 24 (ఆంధ్రజ్యోతి): కుటుంబ కలహాల నేపథ్యంలో బావను కత్తితో పొడిచి బావమరిది హత్య చేశాడు. ఈ ఘటన సత్తెనపల్లి పట్టణంలోని రైల్వే స్టేషన్ రోడ్డులో బుధవారం జరిగింది. సత్తెనపల్లికి చెందిన షేక్ మస్తాన్ అదే పట్టణానికి చెందిన కరీం చెల్లెలిని ఆరు సంవత్సరాల క్రితం వివాహం చేసుకున్నాడు. ఇటీవల మస్తాన్ తన భార్యకు పెద్ద మనుషుల సమక్షంలో విడా కులిచ్చాడు. బుధవారం మస్తాన్ రైల్వే స్టేషన్‌లోని ఓ టీస్టాల్‌లో టీ తాగుతుండగా బావ మరిది కరీం కొబ్బరి బొండాలు నరికే కత్తి తీసుకొచ్చి అతడిపై దాడి చేసి తీవ్రంగా గాయ పరిచాడు. వెంటనే మస్తాన్‌ను స్థానికులు చికిత్స నిమిత్తం ఏరియా ఆసుపత్రికి తరలించగా అప్పటికే అతడు మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మస్తాన్ ను హత్య చేసిన అనంతరం కరీం పట్టణ పోలీస్‌స్టేషన్‌లో లొంగిపోయాడు. డీ ఎస్పీ హనుమంతరావు సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు పట్టణ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

ఈతకు వెళ్లి విద్యార్థి మృతి

పెదనందిపాడు, సెప్టెంబరు 24 (ఆంధ్రజ్యోతి): పెదనందిపాడు మండలం జీజీపాలెం గ్రామానికి చెందిన విద్యార్థి కాంద్రు నితిన్ (20) బుధవారం ఈతకు వెళ్లి మృతి చెందాడు. రావిపాడు వద్ద ఉన్న మల్లాయపాలెం మేజర్ కాలువలో నితిన్ కాలు జారిపడి మృతి చెందినట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. మృతుడు పెదనందిపాడు పీఏఎస్ కళాశాలలో బీఎస్సీ మూడో సంవత్సరం చదువుతున్నట్లు బంధువులు చెప్పారు.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

● విజయవాడ జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గుడ్డు ధర రూ.5.50 ● నెక్ విజయవాడ ఆఫీస్ ఫోన్: 74165 82559

బ్రాయిలర్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ బర్డ్ (కిలో)	125, 134, 145
చికెన్ విత్ స్కిన్(కిలో)	236.00
చికెన్ స్కిన్ లెస్(కిలో)	246.00

31,926 మిర్చి టిక్కీల విక్రయం

గుంటూరు, సెప్టెంబరు 24 (ఆంధ్రజ్యోతి): మిర్చియార్డుకు బుధవారం 33,605 మిర్చి టిక్కీలు విక్రయానికి రాగా ముందురోజు నిల్వ ఉన్న వాటితో కలిపి 31,926 అమ్మకం జరిగినట్లు గుంటూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉన్నతశ్రేణి కార్యదర్శి ఏ చంద్రిక తెలిపారు. ఇంకా యార్డు ఆవరణలో 10,473 మిర్చి టిక్కీలు నిల్వ ఉన్నట్లు పేర్కొన్నారు. వివిధ రకాల మిరపకాయలకు ధరలు ఈ కింది విధంగా నమోదయ్యాయి.

వెరైటీ	కనిష్ఠధర	గరిష్ఠధర
నాన్ ఏసీ కామన్ వెరైటీ		
334	10500	14300
నెంబరు. 5	10000	14000
273	----	----
341	10000	15000
4884	----	----
సూపర్ 10	----	----
నాన్ ఏసీ స్పెషల్ వెరైటీ		
తేజ	10000	14500
షార్క్-1	-----	----
బ్యాడిగి	10000	14800
దేవనూరు డీలక్స్	10000	14000

వెరైటీ	కనిష్ఠధర	గరిష్ఠధర
ఆర్మూరు	9800	12000
ఏసీ కామన్ వెరైటీ		
334	10500	14500
నెంబరు. 5	10000	14200
273	----	----
341	10000	15200
4884	10000	13500
ఏసీ స్పెషల్ వెరైటీ		
తేజ	10000	14700
బ్యాడిగి	10000	14900
దేవనూరు డీలక్స్	10500	14000
తాలుకాయలు	5000	7000

పల్నాడు వార్తలు

పారిశుధ్యంపై దృష్టి సారించండి : కమిషనర్

సత్తెనపల్లి, సెప్టెంబరు 24 (ఆంధ్రజ్యోతి): వర్షాల నేపథ్యంలో అన్ని వార్డుల్లో పారిశుధ్యం మెరుగ్గా ఉండేలా చూడాలని మున్సిపల్ కమిషనర్ ఆనంద్‌కుమార్ సంబంధిత సచివాలయాల సెక్రటరీలకు సూచించారు. మున్సిపల్ కార్యాలయంలో బుధవారం సచివాలయాల సెక్రటరీలతో శానిటేషన్‌పై సమావేశం నిర్వహించారు. అన్ని వార్డుల్లో మురుగు కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయిస్తూ ఉండాలన్నారు. ఆయనతో పాటు శానిటరీ ఇన్‌స్పెక్టర్ విజయసారథి ఉన్నారు. పట్టణంలోని వెంగళరెడ్డి నగర్‌లో గల అర్బన్ హెల్త్ సెంటర్లో జరిగిన వైద్యశిబిరాన్ని ఆయన పరిశీలించారు.

ప్రజలు కాచి వడ పోసిన నీటిని తాగాలి

పట్టణంలోని 31 వార్డుల్లో రక్షిత తాగునీరు సరఫరా జరుగుతుందని, వర్షాల దృష్ట్యా ప్రజలు నీటిని కాచి వడ పోసి తాగాలని మున్సిపల్ కమిషనర్ బుధవారం తెలిపారు. తాగునీరు ఎక్కడైనా కుళాయిల ద్వారా కలుషితమై వస్తే వెంటనే పురపాలక సంఘంలో సిబ్బందికి తెలియజేయాలన్నారు.

సంక్షిప్తం...

● **మాచర్ల :** పట్టణంలోని గౌడ కాలనీ అర్బన్ హెల్త్ సెంటర్లో బుధవారం నిర్వహించిన స్వస్థ్ నారీ - సేవా పక్వాడ్ హెల్త్ క్యాంపునకు విశేష స్పందన లభించింది. వైద్యురాలు బృంగా లక్ష్మీ ప్రసన్న వైద్య సేవలందించారు. బీజేపీ పట్టణ అధ్యక్షుడు ఓర్సు క్రాంతికుమార్, జిల్లా కార్యదర్శి జాన్‌బాబు, పోకూరి కాశీపతి, బొగ్గవరపు మస్తాన్‌రావు, యేచూరి సురేష్‌బాబు, మారం వంశీ, సజ్జన్, శ్రీనివాసరాజు తదితరులు పాల్గొన్నారు.

● **కారంపూడి :** పట్టణంలోని ఆర్యవైశ్య వీధిలో గల సత్యసాయి షిర్డీసాయి ఆలయంలో విజయదశమి రోజున షిర్డీ సాయినాథుడు సమాధి చెందిన సందర్భాన్ని పురస్కరించుకొని సాయినాథునికి బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. విద్యా కమిటి మాజీ చైర్మన్ ఆతుకూరు గోపి దంపతులు అభిషేకాలను నిర్వహించారు. కనకదుర్గ అమ్మవారికి కుంకుమపూజలు జరిపారు. కార్యక్రమంలో ఆలయ కమిటి చైర్మన్ తుమ్మేపల్లి నాగేశ్వరరావు, వెచ్చా వరలక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

● **గురజాలటౌన్ :** గడ్డివామి దగ్ధమైన ఘటన గురజాల పట్టణ శివారులోని దూబ చెరువు వద్ద మంగళవారం అర్ధరాత్రి జరిగింది. పట్టణానికి చెందిన టీడీపీ కార్యకర్త, 30వ బూత్ ఇన్‌చార్జి నందనమూడి రామకృష్ణ దూబచెరువుకు ఆనుకొని ఉన్న తన సొంత స్థలంలో 7 ఎకరాల గడ్డివామికి గుర్తు తెలియని వ్యక్తులు నిప్పంటించారు. దీని విలువ సుమారు రూ.50 వేల విలువ ఉంటుందని బాధితుడు వాపోయాడు. దీనిపై రామకృష్ణ పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదు చేశాడు.

● **బెల్లంకొండ :** బెల్లంకొండ ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో బుధవారం జాతీయ సేవా పథక స్థాపన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రిన్సిపాల్ కే.కవిత హాజరయ్యారు. ఆమె మాట్లాడుతూ ఈ పథకం విద్యార్థులకు సామాజిక సేవలో పాల్గొటానికి అవకాశాన్ని కల్పిస్తుందని తెలిపారు. అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్ పోగ్రాం అధికారి లక్ష్మీ సులోచన, ఆదెయ్య, రమేష్ బాబు, సాంబశివరావు, విద్యార్థులు పాల్గొన్నారు.

● **సత్తెనపల్లి :** ప్రభుత్వం పంపిణీ చేసిన స్మార్ట్ కార్డుల్లో పేర్లు, చిరునామాలు, జనన తేదీలు, కుటుంబ పెద్దతో ఉన్న సంబంధం, ఇతర తప్పుల సవరణకు ప్రభుత్వం అవకాశం కల్పించిందని తహసీల్దార్ చక్రవర్తి బుధవారం తెలిపారు. సచివాలయాల్లో దరఖాస్తే తప్పులు సరి చేసి కొత్త కార్డులు అందిస్తారన్నారు. లబ్ధిదారుల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని వీఆర్‌వోలకు, సచివాలయ సిబ్బందికి తెలియజేశామని తెలిపారు.

● **పిడుగురాళ్ల :** ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో బుధవారం జాబ్ మేళా నిర్వహించారు. పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన జాబ్ మేళాకు పల్నాడు ప్రాంతం నుంచి 138 మంది యువతీ, యువకులు హాజరు కాగా పది కంపెనీల్లో 51 మంది ఉద్యోగాలకు ఎంపికైనట్లు పల్నాడు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి తమ్మాజీరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యోగ కల్పన అధికారి రవీంద్రనాయక్, పిడుగురాళ్ల స్కిల్ హబ్ కో ఆర్డినేటర్లు శ్రీకాంత్, వీరాంజనేయులు, రామకృష్ణారెడ్డి, మస్తాన్, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ క్రిష్టారెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ వెంకట నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

● **పిడుగురాళ్ల:** స్వచ్ఛభారత్ మిషన్‌లో భాగంగా గురువారం ఉదయం పట్టణ పరిధిలోని వాకింగ్ ట్రాక్ వద్ద ఒకరోజు - ఒక గంట-ఒకటిగా స్వచ్ఛ కార్యక్రమం నిర్వహిస్తున్నామని కమిషనర్ శ్రీనివాసులు తెలిపారు.

● **మాచర్ల :** ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం ఈనెల 25వ తేదీన గుంటూరులోని శ్రీవేంకటేశ్వర విజ్ఞాన మందిరంలో నిర్వహించనున్న రణభేరి నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని యూటీఎఫ్ నేతలు కోరారు. ఈ మేరకు బుధవారం పట్టణంలోని యూటీఎఫ్ కార్యాలయంలో రణభేరి కరపత్రాలను విడుదల చేశారు.

● **సత్తెనపల్లి :** పట్టణంలోని ఏరియా వైద్యశాలలో బుధవారం కూటమి నేతల ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. శిబిరంలో నాయకులు ఎలినేడి రామస్వామి, కట్టా శంకరరావు, దరువూరి నాగేశ్వ రరావు, వైద్యశాల సూపరింటెండెంట్ లక్ష్మణరావు, మారెళ్ళ స్వామి, ఎలినేడి లక్ష్మీతులసి, డాక్టర్ సుజాత, ఏరియా వైద్యశాల సిబ్బంది, నరసరావుపేట బ్లడ్ బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

● **రెంటచింతల:** మండలంలోని రెంటాల గ్రామ పంచాయతీకి 10వ వార్డు మెంబర్‌గా ప్రాతినిధ్యం వహిస్తున్న భాగ్యమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. బీజేపీ యువమోర్చా నేత ఇగుటూరి రాజశేఖరరెడ్డి బుధవారం మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించి మట్టి ఖర్చుల నిమిత్తం రూ.5 వేలు అందజేశారు.

● నకరికల్లు, సెప్టెంబరు 24 (ఆంధ్రజ్యోతి): నకరికల్లు మండల ఆర్య వైశ్య సంఘం నూతన కార్యవర్గం ఏర్పాటైనట్టు కార్యదర్శి ఏలూరి శివ లక్ష్మీపతి గుప్తా తెలిపారు. అధ్యక్షుడిగా నకరికల్లుకు చెందిన యక్కల అవినాష్, కోశాధికారిగా దేచవరం గ్రామానికి చెందిన కొత్తమాసు మణికంఠ, కార్యదర్శిగా గుండ్లపల్లికి చెందిన ఏలూరి శివలక్ష్మీపతి గుప్తా ఏర్పాటైనట్టు బుధవారం తెలిపారు.

ఘనంగా దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు

పిడుగురాళ్ల, సెప్టెంబరు 24(ఆంధ్రజ్యోతి): దసరా నవరాత్రుల సందర్భంగా పట్టణం లోని అన్ని దేవాలయాల్లో దేవీ నవరాత్రులు వైభవంగా కొనసాగుతున్నాయి. పట్టణంలోని కల్యాణ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో స్వామిని వరాహ అవతారం, కనకదుర్గ అమ్మ వారి దేవాలయంలో అన్నపూర్ణ దేవిగా వాసవీ అమ్మవారి ఆలయంలో గాయత్రీ దేవిగా గుత్తికొండ బిలంలోని రాజరాజేశ్వరి దేవి అమ్మవారిని అన్నపూర్ణదేవిగా ప్రత్యేక అలంకరణ చేశారు. పట్టణంలోని బొడ్రాయి సెంటర్లో ఉన్న మహలక్షమ్మ చెట్టు వద్ద జరిగిన కుంకు మ పూజలో వందలాది మంది మహిళలు పాల్గొన్నారు.



గాయత్రీ అలంకరణలో పిడుగురాళ్ల వాసవీ అమ్మవారు

● మాచవరం : మండలంలోని పలు గ్రామాల్లో దేవీ నవరాత్రి ఉత్సవాలు బుధవారం వైభవంగా నిర్వహించారు. మాచవరంలోని శ్రీభ్రమరాంబ సమేత చెన్నమల్లేశ్వ స్వామి దేవస్థానంలో అమ్మవారిని గాయత్రీదేవిగా అలంకరించారు. ఆర్యవైశ్య కల్యాణ మండపం లో అమ్మవారిని సంతానలక్ష్మిగా ప్రత్యేకంగా అలంకరించారు.

● మాచర్ల రూరల్: పట్టణంలోని వడ్డెర బజారులో గల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో కుంకుమ పూజలు నిర్వహించారు. పట్టణంలో ఉన్న శ్రీవాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారు బుధవారం భక్తులకు కాళికాదేవి అలంకరణలో దర్శనమిచ్చారు.



మాచర్లలో కాళికాదేవిగా దర్శనమిస్తున్న కన్యకా పరమేశ్వరి అమ్మవారు

● కారంపూడి : దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పట్టణంలోని అంకాళమ్మ, శ్రీవాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారు గాయత్రీదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. వాసవీ అమ్మవారి ఆలయంలో ప్రధాన అర్చకుడు సాగి మణికంఠశర్మ అమ్మవారికి 54 మంది దంపతులతో కుంకుమ పూజలు నిర్వహించారు. ● వాసవీ కన్యకా పరమేశ్వరి కల్యాణ మండపంలో, నూతన బస్టాండ్ వద్ద గల శరవణ రెసిడెన్సీ వద్ద, వాసవీ హైట్స్ వద్ద, రజక వీధిలోను, తోట బజారు వద్ద, పోలేరమ్మ గుడి వెనుక వీధిలోను మహిళలు బతుకమ్మ పూజలు జరిపారు.

● గురజాలటౌన్: శ్రీవాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారు అన్నపూర్ణాదేవి అలంకారంలో దర్శనమిచ్చారు. లక్ష్మీ టాకీస్ సెంటర్లో నవదుర్గ ఫ్రెండ్స్ సర్కిల్ ఆధ్వర్యాన అమ్మవారు విగ్రహం ఏర్పాటు చేశారు.

● రెంటచింతల: దసరా శరన్నవరాత్రి మహోత్సవాలు మూడో రోజైన బుధవారం అమ్మవార్లు వివిధ రూపాల్లో పూజలందుకున్నారు. సత్రశాలలోని శ్రీభ్రమరాంబ అమ్మవా రిని అన్నపూర్ణాదేవిగా, శ్రీవాసవీ అమ్మవారు శ్రీమహాచండీదేవిగా, జంక్షన్లోని శ్రీకనకదుర్గ అమ్మవారు లలితా దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు.

● సత్తెనపల్లి : పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో అమ్మవార్లను, బతుకమ్మలను ఏర్పాటు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పలు ఆలయాల్లో అమ్మవారు అన్నపూర్ణాదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. బతకమ్మలకు కూడా పూజలు చేశారు.



సత్తెనపల్లిలో అన్నపూర్ణాదేవిగా అమ్మవారు

● నకరికల్లు: చేజర్ల గంగా భ్రమరాంభ పార్వతి సమేత కపోతేశ్వర స్వామి దేవాలయంలో, నరసింగపాడులోని గంగా అన్నపూర్ణ సమేత, మరకత లింగ చంద్రమౌళేశ్వర స్వామి దేవాలయంలో వైష్ణవీదేవి అలంకారంలో, కుంకలగుంటలోని భద్రకాళి సమేత ఉత్కంఠ వీరభద్ర స్వామి దేవాలయంలో గాయత్రీదేవి అలంకారంలో భద్రకాళి అమ్మవా రు భక్తులకు దర్శనమిచ్చారు. శరన్నవరాత్రులు పురస్కరించుకొని దేవాలయాల్లో రుద్రహో మం, చండీ హోమం నిర్వహిస్తున్నారు.

● రాజుపాలెం: రాజుపాలెంలోని అంకమ్మతల్లి ఆలయంలో అమ్మవారు గాయత్రీ దేవిగా భక్తులకు దర్శనమించారు.

● పెదకూరపాడు : మండలంలోని పలు గ్రామాల్లో బుధవారం మహిళలు ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఆట పాటలతో బతకమ్మకు ప్రత్యేక పూజలను చేశారు.

● అచ్చంపేట : మాదిపాడు గ్రామంలోని శృంగేరి శారదా పీఠం ఆధ్వర్యంలో ఏర్పాటైన వేద పాఠశాలలో అమ్మవారిని అన్నపూర్ణా దేవిగా అలంకరించారు. అచ్చంపేటలోని శ్రీవాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారిని లలితాదేవిగా అలంకరించారు.

● క్రోసూరు : క్రోసూరులోని వాసవీ కన్యకా పరమేశ్వరీ అమ్మవారి ఆలయంలో అన్నపూర్ణాదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. కిరాణ వర్తకుల సంఘం నాయకులు కోట ప్రభాకరరావు అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించారు.

● బెల్లంకొండ: బెల్లంకొండలో బుధవారం మహాలక్ష్మీదేవి నిలయంలో అమ్మవారు మహాలక్ష్మీదేవి అన్నపూర్ణాదేవిగా పూజలందుకుంటుంది. భక్తులు భారీగా తరలివచ్చి ప్రత్యే క పూజలు నిర్వహించారు. భక్తులకు భారీగా తీర్థ ప్రసాద వితరణ జరిగింది.

● దుర్గి : దేవీ శరన్నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా దుర్గిలోని ముటుకూరు రోడ్డులో గల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కనకదుర్గ అమ్మవారు బుధవారం అన్నపూర్ణాదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు.



సచివాలయంకు వెళ్ళే దారికి అడ్డుగా పెట్టిన ఎద్దుల బండి

నాగిరెడ్డిపాలెం సచివాలయానికి రహదారి లేదు

బెల్లంకొండ, సెప్టెంబరు 24 (ఆంధ్రజ్యోతి): మండలంలోని నాగిరెడ్డిపాలెం సచివాలయానికి వెళ్లే రహదారి లేదంటూ గ్రామానికి చెందిన కొందరు రోడ్డుపై ఎద్దుల బండి అడ్డంగా నిలబెట్టారు. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం సచివాలయానికి వెళ్లే రహ దారి తమ సొంత స్థలమని, వెళ్లటానికి వీల్లేదని స్థల యజమాని పేర్కొన్నారు. అంతే కాకుండా సంవత్సరం క్రితం కూడా ఈ రహదారిలో వెళ్లటానికి వీల్లేదని అడ్డుగా కొన్ని వస్తువులను వేయటంతో స్పందించిన టీడీపీ నాయకులు చర్చించి సమస్యను పరిష్కరిం చారు. ప్రస్తుతం మళ్లీ ఇదే రిపీట్ అవ్వటంతో సచివాలయానికి వెళ్లే సిబ్బంది అటు వెళ్లటానికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పం దించి ఆ రహదారి ఎవరిది?, రహదారి లేక పోతే రోడ్డు ఎందుకు వేశారని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. అధికారులు సమస్యను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.

మాతృభూమి రుణం తీర్చుకుంటాం : ఎన్‌ఆర్‌ఐలు

వెల్దుర్తి, సెప్టెంబరు 24 (ఆంధ్రజ్యోతి): పుట్టిన ప్రాంతాన్ని అభివృద్ధి చేసి మాతృభూమి రుణం తీర్చుకుంటామని ఎన్‌ఆర్‌ఐలు గాడిపర్తి ఎన్ రావు, అతడి కుమారుడు కిరణ్‌కుమార్‌లు అన్నారు. లోయపల్లి గ్రామానికి చెందిన ఎన్ రావు 40 సంవత్సరాలు క్రితం ఉద్యోగరీత్యా అమెరికాకు వెళ్లి అక్కడ స్థిరపడ్డారు. బుధవారం తన స్వగ్రామమైన లోయపల్లికి వచ్చి అనంతరం తన భార్య భారతి, కుమారుడు కరణ్‌కుమార్‌తో కలిసి మాచర్ల పట్టణానికి వచ్చి కేసీసీ గెస్ట్‌హౌస్‌లో విలేకరులతో మాట్లాడారు. తాను అమెరికాలో గుండెలో చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించే ఎంజైమ్‌పై రీసెర్చ్ చేస్తున్నట్లు చెప్పారు. ఇక్కడున్న వాతావరణాన్ని పరిశీలించి ఈ ప్రాంతంలోనే రీసెర్చ్ సెంటర్‌ను ప్రారంభించి యువతకు ఉపాధి కల్పించాలనే ఆలోచనతో ఉన్నట్లు తెలిపారు. ప్రభుత్వం సానుకూలంగా స్పందించి అనుమతినిస్తే అనువైన ప్రాంతాన్ని గుర్తించి రీసెర్చ్ సెంటర్ నిర్మాణం చేపడతామన్నారు.

మున్సిపల్ భవనాన్ని పరిశీలించిన ఎస్ఈ

పిడుగురాళ్ల, సెప్టెంబరు 24 (ఆంధ్రజ్యోతి): పిడుగురాళ్లలో నిర్మాణంలో ఉన్న మున్సిపల్ కార్యాలయ నూతన భవనాన్ని ఎస్ఈ దాసరి శ్రీనివాసరావు బుధవారం పరిశీలించారు. కౌన్సిల్ హాలు, అధికారులు గదులు, సిబ్బంది గదులను పరిశీలించి సూచనలు చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఐ శ్రీనివాసులు, డీఈ ఆదం షఫి, ఏఈ వై రోహిణి పాల్గొన్నారు.



మున్సిపల్ భవనాన్ని పరిశీలిస్తున్న ఎస్ఈ శ్రీనివాసరావు

మండలంలో 25 గోవుల షెడ్ల నిర్మాణం

క్రోసూరు, సెప్టెంబరు 24 (ఆంధ్రజ్యోతి): మండలంలో మినీ గోకులం పథకం కింద 25 గోవుల షెడ్లు మంజూరైనట్టు ఎంపీడీవో జీ శ్రీనివాసరావు తెలియజేశారు. మండలంలోని అందుకూరులో బుధవారం క్యాటిల్ షెడ్ నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేశారు. ఒక్కొక్క షెడ్డు నిర్మాణ వ్యయం రూ.2.30 లక్షలు ఉంటుందని, దీనిలో లబ్ధిదారుని వాటాగా రూ.23వేలు చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. చిలకా దత్తుకు చెందిన స్థలంలో క్యాటిల్ షెడ్డు నిర్మాణాన్ని ప్రారంభించారు. పాడి రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగించుకోవాలని మాజీ సర్పంచ్ తాళ్ళూరి శ్రీనివాసరావు కోరారు. కార్యక్రమంలో ఎన్‌ఆర్‌ఈజీఎస్ ఏపీవో వెంకటేశ్వరరావు, పశు వైద్యాధికారి డాక్టర్ బషీర్, టెక్నికల్ అసిస్టెంట్ వెంకట స్వామి, రమణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో మహిళ మృతి

గురజాలటౌన్, సెప్టెంబరు 24 (ఆంధ్రజ్యోతి): మండలంలోని గొట్టిముక్కల గ్రామానికి చెందిన రావిపాటి వెంకట్రావమ్మ (55) హైదరాబాద్‌లో నివాసముంటుంది. మంగళవారం రాత్రి ఇంట్లో ప్రమాదవశాత్తూ విద్యుదాఘాతానికి గురై మరణించింది. మృతదేహాన్ని బుధవారం స్వగ్రామానికి తీసుకొచ్చారు. కూటమి నేతలు ఆమె భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులర్పించారు.

టీడీపీ మహిళా నాయకురాలు అనసూయమ్మ...

దాచేపల్లి, సెప్టెంబరు 24 (ఆంధ్రజ్యోతి): టీడీపీ మహిళా నాయకు రాలు, సహకార సంఘం మాజీ సభ్యురాలు బెల్లంకొండ అనసూయ మ్మ(70) బుధవారం అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొందుతూ మృతి చెందింది. ఆమె కుమారుడు టీడీపీ మండల మాజీ కన్వీనర్, కోడలు నడికూడి వ్యవసాయ మార్కెట్ యార్డు చైర్మన్‌గా ఉన్నారు. అనసూయమ్మ మరణవార్తతో ఎమ్మెల్యే యరపతినేని సంతాపాన్ని తెలి పారు. మండల నాయకులు నివాళులర్పించారు.

మహిళల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

నకరికల్లు, సెప్టెంబరు 24 (ఆంధ్రజ్యోతి) : మహిళల ఆరోగ్యంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని వైద్యాధికారి డాక్టర్ షేక్ హసీన తెలిపారు. గుండ్లపల్లిలో స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్‌లో భాగంగా ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు.

కాంట్రాక్ట్ విద్యుత్ ఉద్యోగుల నిరసన ప్రదర్శన

రెంటచింతల, సెప్టెంబరు 24(ఆంధ్రజ్యోతి): తమ ఉద్యోగాలను పర్మినెంట్ చేయాలని కోరుతూ కాంట్రాక్ట్ విద్యుత్ ఉద్యోగులు చేపట్టిన ఆందోళన బుధవారం నాటికి 7వ రోజు చేరగా ఐదుగురు ఉద్యోగులు రిలే నిరాహార దీక్షలో కూర్చొన్నారు. తెలుగునాడు ట్రేడ్ యూనియన్ కార్యదర్శి ఎండపల్లి సుబ్బారావు మాట్లాడుతూ 15 ఏళ్లగా చాలీచాలని వేతనాలతో పనిచేస్తున్న ఒప్పంద ఉద్యోగులను పర్మినెంట్ చేయాలనే దానిపై ప్రభుత్వం దృష్టిపెట్టాలని డిమాండ్ చేశారు. పరిపాలనా భవనం నుంచి మెయిన్ గేట్ వరకు నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ దీక్షా శిబిరాన్ని ప్రాజెక్టు ఎస్ ఈ కె.వెంకటరమణ, జీఎం శ్రీనివాస్ సందర్శించి సంఘీభావాన్ని ప్రకటించారు.

లయన్స్ క్లబ్ మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలి

పిడుగురాళ్ల, సెప్టెంబరు 24 (ఆంధ్రజ్యోతి): పల్నాడులో లయన్స్ క్లబ్ ద్వారా మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని లయన్స్ క్లబ్ జిల్లా గవర్నర్ సీహెచ్ హరిప్రసాదరావు అన్నారు. పిడుగురాళ్ల లయన్స్ క్లబ్ (అక్షయ) అధ్యక్షుడిగా పట్టణానికి చెందిన ఆవుల జనార్ధన్ ప్రమాణ స్వీకార కార్యక్రమం స్థానిక ఆర్యవైశ్య కల్యాణ మండపంలో బుధవారం ఘనంగా జరిగింది. అనంతరం లయన్స్ క్లబ్ అధ్యక్షుడిగా ఆవుల జనార్ధన్, కమిటీ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా జనార్ధన్ దంపతులను పట్టణ ప్రముఖులు, లయన్స్ క్లబ్ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ మాజీ గవర్నర్ విజయచందు, జోన్ చైర్మన్ టంగుటూరి సతీష్, కోడూరు కాశీ శంకర్, పట్టాభి రామశాస్త్రి, పిల్లా చెన్నారావు, కొమ్మా మహేష్ తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛరథం పనితీరును పరిశీలించిన ఎంపీడీవో

అమరావతి, సెప్టెంబరు 24(ఆంధ్రజ్యోతి): మండలపరిధిలోని ధరణికోట గ్రామంలో తిరుగుతున్న స్వచ్ఛరథం పనితీరును ఎంపీడీవో టి.పార్వతి పరిశీలించారు. గ్రామస్థులు ప్లాస్టిక్ వ్యర్థపదార్థాలను స్వచ్ఛరథం వద్దకు తీసుకు వచ్చి వాటికి ప్రత్యామ్నాయంగా నిత్యావసర సరుకులను తీసుకెళతారు. ఎంపీడీవో స్థానిక మహిళలకు అవగాహన కల్పిం చారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయంలో పీ-4 కార్యక్రమంపై సచివాలయ సిబ్బందికి అవగాహన కల్పించారు.

సాగర్ కుటుంబసభ్యులకు న్యాయం చేయాలి

నకరికల్లు, సెప్టెంబరు 24 (ఆంధ్రజ్యోతి): వర్ల సాగర్‌బాబు కుటుంబానికి ప్రభుత్వం న్యాయం చేయాలని కోరుతూ బుధవారం తహసీల్దార్ కే.పుల్లారావుకు సాగర్ బాబు, అతని కుటుంబసభ్యులు, ప్రజా సంఘాల నాయకులు బుధవారం వినతి పత్రం అందజేశారు. ప్రభుత్వానికి ఈ విషయమై నివేదిక పంపుతారని తహసీల్దార్ పుల్లారావు తెలిపారు. పీడీఎం నేతలు వై వెంకటేశ్వరరావు, షేక్ మస్తాన్‌వలి, ఆర్ ప్రసన్నకుమార్, పిచ్చారావు, కోటానాయక్, మణికంఠ, కుమారి, రవి పాల్గొన్నారు.

తాగు నీరు కావాలంటూ రోడ్డెక్కిన మహిళలు

దాచేపల్లి, సెప్టెంబరు 24 (ఆంధ్రజ్యోతి): తాగునీరు అందక ఇబ్బంది పడుతున్నామని, తాగునీరు ఇచ్చి తమను ఆదుకోవాలని మహిళలు రోడ్డెక్కి నిరసన వ్యక్తం చేశారు. బుధవారం దాచేపల్లి నగర పంచాయతీ దుర్గా భవానీ కాలనీలో నెల రోజులుగా పైపులు మరమ్మతుల భారినపడ్డాయి. పైపులకు మరమ్మతులు చేసి తాగునీరు ఇప్పించా లని కాలనీ వాసులు అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. అధికారులు స్పందించక పోవటంతో మహిళలు రహదారి పైకి వచ్చి నిరసన వ్యక్తం చేశారు.

ఈ-పంట నమోదుకు 30 వరకు గడువు : ఏడీఏ

క్రోసూరు, సెప్టెంబరు 24 (ఆంధ్రజ్యోతి): ఈ క్రాపు నమోదుకు ఈనెల 30వ తేదీ వర కు మాత్రమే గడువు ఉందని క్రోసూరు ఏడీఏ పీ మస్తానమ్మ అన్నారు. బుధవారం మం డలంలోని బయ్యవరం, అనంతవరం గ్రామాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఏవో ఈ వేణుగోపాల్, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

● నకరికల్లు, సెప్టెంబరు 24 (ఆంధ్రజ్యోతి): భూసార పరీక్షల ఆధారం గా భూమిలో ఉన్న లోపాలకు అనుగుణంగా సిఫార్స్ చేసిన ఎరువు లను వాడాలని ఏవో కే దేవదాసు రైతులకు సూచించారు. బుధవారం చీమలమర్రిలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. రైతుల భూసార కార్డులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో వీఏఏ ఎస్ రాజశేఖర్, రైతులు పాల్గొన్నారు.

● పెదకూరపాడు, సెప్టెంబరు 24 (ఆంధ్రజ్యోతి): పత్తిలో గులాబీరంగు పురుగు ఉధృతిని అంచనా వేయటానికి ఎకరానికి నాలుగు లింగాకర్షక బుట్టలు అడుగు ఎత్తులో అమ ర్చుకోవాలని మండల వ్యవసాయ అధికారి వీ కృష్ణయ్య అన్నారు. పెదకూరపాడులో బుధవారం పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యవ సాయ సహాయకులు హనుమాన్ నాయక్ పాల్గొన్నారు.

స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్‌పై అవగాహన

రాజుపాలెం,సెప్టెంబరు 24(ఆంధ్రజ్యోతి): స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్‌పై మహిళలకు అవగాహన కల్పించాలని టీడీపీ క్లస్టర్ ఇన్‌చార్జి షేక్ అల్లాబక్షు కోరారు. బుధవారం మండలంలోని గణపవరంలో స్వస్థ్ నారీ సశక్త్ పరివార్ అభియాన్ నిర్వహించారు. శిబిరంలో మొత్తం 169 మంది మహిళలకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. శిబిరం ఏర్పాటుకు కావాల్సిన అవసరాలను కూటమి నేతలు మొరసా శ్రీనివాసరావు, నర్రా మల్లయ్య, పద్మజ, మల్లేశ్వరి, ఆరోగ్య సర్వేక్షకులు వసంతరావు, ఉషారాణి, అలేఖ్య, సరళ, షరీఫ్, తదితరులు ఉన్నారు.

ఉచిత కంటి వైద్యశిబిరం

పెదకూరపాడు, సెప్టెంబరు 24 (ఆంధ్రజ్యోతి) : కంటిలో శుక్లాలు ఉన్న వారికి నేత్ర వైద్య శిబిరం ఎంతో ఉపయోగపడుతుందని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి మునగోటి శ్రీనివాసరావు, మాజీ ఎంపీటీసీ గుత్తికొండ శ్రీనివాసరెడ్డి అన్నారు. మండలంలోని 75 తాళ్ళూరులో కాకాని శంకర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో జిల్లా అంధత్వ నివారణ సంస్థ సౌజన్యంతో బుధవారం ఉచిత కంటి వైద్యశిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నేత్ర వైద్యులు డాక్టర్ ప్రసన్నకుమార్, శంకర్ కంటి వైద్య సిబ్బంది సైదులు, రాంబాబు, శ్రీనివాసరెడ్డి, వంగా పిచ్చిరెడ్డి, చల్లపల్లి పానయ్య, డాక్టర్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

చలమయ్య మృతి బాధాకరం

● **గురజాల ఎమ్మెల్యే యరపతినేని**

విజయపురిసౌత్, సెప్టెంబరు 24 (ఆంధ్రజ్యోతి): టీటీడీ అడిషనల్ ఈవో చిరుమామిళ్ల వెంకయ్యచౌదరి తండ్రి చలమయ్య అనారోగ్యంతో మృతిచెందడం బాధాకరమని గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు అన్నారు. బుధవారం మండలంలోని బెల్లంకొండవారిపాలెంలో చలమయ్య భౌతికకాయాన్ని ఆయన సందర్శించి నివాళులర్పించారు. ఆయన వెంట మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ యాగంటి మల్లికార్జునరావు, బొట్టు కోటేశ్వరరావు, తిక్కా కొండలు, మల్లెల శివశంకర్, గాజుల చిన ఆంజనేయులు, కంతేటి శివప్రసాద్, చిరుమామిళ్ల కృష్ణయ్య, కుర్రి శివారెడ్డి, డీలర్ వెంకటేశ్వర్లు, కర్నాటి రామయ్య, చిరుమామిళ్ల వెంకటేశ్వర్లు, ఘంటా ధనుంజయరావు, గొట్టిముక్కల బాబు తదితరులు పాల్గొన్నారు. అలాగే కలెక్టర్ కృతికాశుక్లా కూడా చలమయ్యభౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. వెంకయ్యచౌదరి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. కలెక్టర్ వెంట డీఆర్‌వో మురళి, మాచర్ల తహసీల్దార్ కిరణ్‌కుమార్ తదితరులు ఉన్నారు.



చలమయ్య భౌతికకాయం వద్ద నివాళులర్పిస్తున్న గురజాల ఎమ్మెల్యే యరపతినేని

మ్యాజిక్ డ్రెయిన్స్‌తో మురుగునీటి సమస్యకు పరిష్కారం

● **పైలెట్ ప్రాజెక్టుగా గాదెవారిపాలెం ఎంపిక**

● **అసిస్టెంట్ ప్రాజెక్టు డైరెక్టర్ వెంకట నారాయణ**

క్రోసూరు, సెప్టెంబరు 24 (ఆంధ్రజ్యోతి): గ్రామీణ ప్రాంతాల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వినూత్న రీతిలో ప్రయోగాత్మకంగా ప్రవేశ పెట్టిన మ్యాజిక్ డ్రెయిన్స్ ద్వారా మురుగు నీటి సమస్యకు పరిష్కారం లభిస్తుందని అసిస్టెంట్ ప్రాజెక్టు డైరెక్టర్ వెంకట నారాయణ అన్నారు. మండలంలోని గాదెవారిపాలెం గ్రామాన్ని మ్యాజిక్ డ్రెయిన్స్ నిర్మాణం కోసం పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసినట్టు తెలిపారు. గ్రామంలో నిర్మాణం జరుపుకుంటున్న మ్యా జిక్ డ్రెయిన్స్‌ను బుధవారం ఆయన పరిశీలించారు. గ్రామంలో 166 మీటర్లు మ్యాజిక్ డ్రె యిన్‌ను మొదటి దశలో ప్రయోగాత్మకంగా నిర్మాణం చేస్తున్నట్టు తెలిపారు. ఈ నెలాఖరు నాటికి గ్రామంలో మురుగునీటి పారుదల సౌకర్యం లేని ప్రతి చోట మ్యాజిక్ డ్రెయిన్‌లను నిర్మించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్టు తెలిపారు. ఆయనతో పాటు ఎన్‌ఆర్‌ఈజీఎస్ ఏపీవో వెంకటేశ్వరరావు, టెక్నికల్ అసిస్టెంట్‌లు, ఫీల్డ్ అసిస్టెంట్‌లు, ఇంజనీరింగ్ అసిస్టెంట్‌లు ఉన్నారు.



గాదెవారిపాలెంలో మ్యాజిక్ డ్రెయిన్స్ నిర్మాణాన్ని పరిశీలిస్తున్న అసిస్టెంట్ పీడీ వెంకటనారాయణ

ఏక్ దిన్.. ఏక్ గంట కార్యక్రమంలో పాల్గొనండి : కమిషనర్

గురజాలటౌన్, సెప్టెంబరు 24 (ఆంధ్రజ్యోతి): కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛతాహి సేవా - 2025లో భాగంగా గురువారం ఉదయం 8 గంటలకు నిర్వహించనున్న ఏక్ దిన్.. ఏక్ గంట కార్యక్రమంలో పాల్గొనాలని కమిషనర్ శివన్నారాయణ కోరారు. స్థానిక బ్రహ్మనాయుడు సెంటర్ నుంచి ప్రభుత్వ హైస్కూల్ వరకు రోడ్డును శుభ్రం చేయడం, హైస్కూల్ గ్రౌండ్ చుట్టూ మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహిస్తారన్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు హాజరుకావాలన్నారు.

డోర్ టూ డోర్ ఫీవర్ సర్వే చేయండి

గురజాల నగర పంచాయతీ పరిధిలోని ఏఎన్ఎంలు డోర్‌టూడోర్ సర్వే చేయాలని కమిషనర్ శివన్నారాయణ అన్నారు. సీజనల్ వ్యాధులపై వైద్య సిబ్బందికి ఎప్పటికప్పుడు అవగాహన కల్పిస్తున్నామన్నారు. జ్వరాలు, డెంగీ, మలేరియా, డయేరియా వంటి వ్యాధులు ప్రభలకుండా ఏఎన్ఎంలతో సర్వే చేయించి ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటామన్నారు.

ఆరోగ్యమైన మహిళల ద్వారానే సమాజాభివృద్ధి

● **టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు నలజాల సదాశివరావు**

క్రోసూరు, సెప్టెంబరు 24 (ఆంధ్రజ్యోతి): మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే సమాజం అభివృద్ధి సాధిస్తుందని టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు నలజాల సదాశివరావు అన్నారు. స్వస్థ్ నారీ కార్యక్రమంలో భాగంగా బుధవారం 88 తాళ్ళూరులో జరిగిన వైద్యశిబిరాన్ని ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడారు. వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ గఫ్రూన్ మాట్లాడుతూ ఆరోగ్య శిబిరం ద్వారా మహిళలకు వైద్య పరీక్షలు ఉచితంగా నిర్వహిస్తారన్నారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ వెంకటలక్ష్మి ఆధ్వర్యంలో పౌష్టికాహార ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమంలో మండల ఆరోగ్య విస్తరణ అధికారి శిఖా శ్యామ్‌సన్, మాజీ జడ్పీటీసీ ఈ.బాల రామకృష్ణంరాజు, గ్రామ సర్పంచ్ కలకోటి ఏసమ్మ తదితరులు పాల్గొన్నారు.



ఆరోగ్య శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడుతున్న టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు నలజాల సదాశివరావు

అవార్డు గ్రహీతలకు రాష్ట్రపతి భవన్‌లో ఆతిథ్యం

సత్తెనపల్లి, సెప్టెంబరు 24 (ఆంధ్రజ్యోతి) : జాతీయ చేనేత అవార్డు గ్రహీతలకు, వారి జీవిత భాగస్వాములకు రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము మంగళవారం ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో ఆతిథ్యం ఇచ్చారు. సత్తెన పల్లి పట్టణానికి చెందిన జాతీయ చేనేత అవార్డు గ్రహీత కర్నాటి మురళీ దంపతులు ఆతిథ్యంలో పాల్గొన్నారు.

నల్లబర్లి పొగాకు సాగు నిషేధం

సత్తెనపల్లి రూరల్: నల్లబర్లి పొగాకు సాగును, పొగాకు నారు పెంపకాన్ని ప్రభుత్వం నిషేధించిందని ఏవో బీ.సుబ్బారెడ్డి బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు సేవా కేంద్రాల సిబ్బంది ప్రతి గ్రామంలో నల్లబర్లి పొగాకు సాగును నిషేధించిన విషయాన్ని రైతులకు తెలియజేయాలని సూచించారు.

● ముప్పాళ్ళ: ముప్పాళ్ళలో సమావేశమైన మండల స్థాయి అధి కారుల బృందం సభ్యులు మాట్లాడుతూ మండలంలో పొగాకు సాగు పూర్తిగా నిషేధం అన్నారు. సమావేశంలో తహసీల్దార్ నగేష్, ఎస్ఐ సోమేశ్వర రావు, ఏవో శ్రీధర్‌రెడ్డి పాల్గొన్నారు.



రూ.163 కోట్లతో పాఠశాలల అభివృద్ధి

● 112 మందికి కారుణ్య నియామకాలు
● 108 మందికి పదోన్నతులు

● ఆంధ్రజ్యోతితో జిల్లా పరిషత్ చైర్ పర్సన్ హెనీ క్రిస్టీనా

ఉమ్మడి గుంటూరు జిల్లా పరిషత్ చైర్ పర్సన్‌గా కత్తెర హెనీ క్రిస్టీనా బాధ్యతలు స్వీక రించి సెప్టెంబరు 25కు నాలుగేళ్లు పూర్తయ్యాయి. ఈ సందర్భంగా ఆమె బుధవారం 'ఆంధ్రజ్యోతి'తో మాట్లాడారు. జిల్లా పరిషత్ ద్వారా ఉమ్మడి గుంటూరు జిల్లాలో చేపట్టిన వివిధ అభివృద్ధి కార్యక్రమాల గురించి ఆమె వివరించారు.

(గుంటూరు సిటీ, ఆంధ్రజ్యోతి)

ఉమ్మడి గుంటూరు జిల్లాలో జడ్పీ నిధుల ద్వారా మౌలిక వసతులు కల్పించేందుకు ప్రాధాన్యమినిచ్చామని, ముఖ్యంగా తాగునీటి సరఫరా, మురుగు కాలువల నిర్మాణం, రైతులు పంట పొలాలకు వెళ్లే రోడ్ల నిర్మాణం, స్మశాన వాటికలకు ప్రహరీ గోడల నిర్మాణం వంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని చెప్పారు. జనరల్ ఫండ్స్‌తో పాటు, 15వ ఆర్థిక సంఘం నిధులు రూ. 163 కోట్లతో ఆయా అభివృద్ధి పనులకు వెచ్చించినట్లు తెలిపారు.

విద్యాభివృద్ధికి నిధులు కేటాయింపు..

జిల్లా పరిషత్ పాఠశాలల్లో 10వ తరగతి ఉత్తీర్ణత శాతం పెంచేందుకు ప్రణాళిక రూపొం దించామని చెప్పారు. పదో తరగతి విద్యార్థుల కోసం విద్యా దీవెన పథకంలో భాగంగా రూ.61 లక్షలతో 34,747 మందికి స్టడీ మెటీరియళ్లు అందజేశామని తెలిపారు. పరీక్షలకు విద్యార్థులను సన్నద్ధం చేసేందుకు స్టడీ అవర్లు ఏర్పాటు చేశామన్నారు. పరీక్షల సమయంలో విద్యా ర్థులకు పౌష్టికాహారం అందజేయడానికి ప్రతి ఏటా రూ. 54.39 లక్షలు కేటాయిస్తున్నట్లు తెలి పారు. అందువల్లే జిల్లా పరిషత్ పాఠశాలల్లో 10వ తరగతి ఉత్తీర్ణత 85 శాతం సాధించామని చెప్పారు. అలాగే జిల్లా పరిషత్ పాఠశాలల్లో 5,388 రాత్రి కాపలాదారుల పోస్టులను కేటాయించినట్లు తెలిపారు.

కారుణ్య నియామకాలకు మోక్షం..

తాను పదవి చేపట్టిన తర్వాత ఎన్నో సంవత్సరాల నుంచి పెండింగ్‌లో ఉన్న కారుణ్య నియామకాలకు మోక్షం కల్పించానని చెప్పారు. అర్హతలను బట్టి 112 మందికి ఉద్యోగాలు ఇచ్చామని, 108 మంది జిల్లా పరిషత్ ఉద్యోగులకు వివిధ స్థాయిల్లో పదోన్నతులు కల్పించామన్నారు. ఉమ్మడి గుంటూరు జిల్లాలో జిల్లా పరిషత్‌కు రూ. వందల కోట్ల ఆస్తులు ఉన్నాయని, వాటిని అన్యాక్రాంతం చేసేందుకు చాలా మంది ప్రయ త్నం చేశారని చెప్పారు. తాను పదవిలోకి వచ్చిన తర్వాత ఆర్డీవోతో ఒక ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేసి వాటి పరిరక్షణకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు.

జడ్పీటీసీలకు గౌరవం దక్కేలా...

చాలా సందర్భాల్లో ప్రభుత్వ కార్యక్రమాల నిర్వహణ సమయంలో జడ్పీటీసీలకు సరైన గౌరవం దక్కటం లేదని గుర్తించి, ఆ పరిస్థితిని నివారించేందుకు ప్రోటోకాల్ పాటించాల్సిందేనని అన్ని శాఖల అధికారులను ఆదేశించినట్లు చెప్పారు. దాంతో పాటు నిధుల కేటాయింపులో కూడా వాళ్ళకే అధిక ప్రాధాన్యమివ్వాలని తాను స్వయంగా నిర్ణయించుకున్నట్లు హెనీ క్రిస్టీనా చెప్పారు.

● సాధారణ పంటల కంటే వీటికే 50 శాతం సబ్సిడీ
● డ్రిప్ ఇరిగేషన్, యంత్రపరికరాల పంపిణీ
● ప్రభుత్వ సాయంతో రైతులకు మరింత ఊతం


ఏనుగుపాలెంలో డ్రాగన్ ఫ్రూట్ సాగు చేస్తున్న గణప వెంకటకోటయ్య

ఏనుగుపాలెం గ్రామానికి చెందిన గణప వెంకటకోటయ్య తన పొలంలో 2 ఎకరాల్లో డ్రాగన్ ఫ్రూట్ పంటను సాగు చేశాడు. సంవత్సరానికి 15 టన్నుల పంటను పండిస్తూ.. టన్నుకు రూ.70 వేల నుంచి రూ. 80 వేలు అర్జిస్తున్నాడు. అధిక లాభాలు వస్తుండటంతో మరో ఎకరంలో కూడా డ్రాగన్ ఫ్రూట్ పంటను సాగు చేసే ఆలోచనలో ఉన్నాడు.

హార్టికల్చర్ పంటలపై రైతుల మొగ్గు

వినుకొండటౌన్, సెప్టెంబరు 24 (ఆంధ్రజ్యోతి): సాధారణ పంటల కంటే హార్టికల్చర్ పంటలకు అధిక ఆదాయం వస్తుండడంతో రైతులు వాటిని పండించేందుకు మొగ్గు చూపుతున్నారు. ప్రభు త్వం కూడా సాధారణ పంటల కంటే వీటికే 50శాతం మేర సబ్సిడీలు అందిస్తుండటం, మౌలిక వసతులు, రాయితీలు కల్పిస్తూ ప్రోత్సాహాన్ని అందిస్తుండటంతో హార్టికల్చర్ పంటలు వేసేందుకు ముందుకొస్తున్నారు. పండ్లు, కూరగాయలు, స్పైసీ, ప్లాంటేషన్ క్రాప్స్, పూల మొక్కలు తదితర పంటలను రైతులు పండిస్తున్నారు. వినుకొండ మండలంలో 3565.57 ఎకరాల్లో హార్టికల్చర్ పంటలను రైతులు సాగుచేస్తుండగా... బొల్లాపల్లి మండలంలో 12,157.96 ఎకరాల్లో, నూజెండ్ల మండలంలో 2197.96 ఎకరాల్లో, శావల్యాపురం మండలంలో 486.96 ఎకరాల్లో, ఈపూరు మండలంలో 2908.85 ఎకరాల్లో మొత్తం 21,317.31 ఎకరాల్లో రైతులు సాగుచేస్తున్నారు. జిల్లావ్యాప్తంగా 1,49,376.54 ఎకరాలను సాగుచేస్తున్నట్లు హార్టికల్చర్ అధికారి నబీరసూల్ తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో హార్టికల్చర్ పంటలకు సబ్సిడీ, డ్రిప్ ఇరిగేషన్ లభించకపోవడంతో కొంతమేరకు హార్టికల్చర్ పంటలు వేసేందుకు రైతులు వెనుకంజ వేశారు. కూట మి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులకు సబ్సిడీతో పాటు డ్రిప్ ఇరిగేషన్, యంత్రపరికరాలు అందించడంతో రైతులు హార్టికల్చర్ పంటలపై మొగ్గుచూపుతున్నారు. చిన్నతరహా నర్సరీలు, మష్రూమ్ యూనిట్లు, మినీ ప్రాసెసింగ్ యూనిట్లు, కోల్డ్ రూమ్‌లు, సోలార్ క్రాప్ డ్రయర్, తేనె పరిశ్రమ, పండ్ల తోటలు వంటి రకాలకు 50 శాతం మేరకు సబ్సిడీలు అందిస్తూ రైతులకు ప్రభుత్వం అండగా నిలుస్తోంది.


సబ్సిడీపై రైతులు ఏర్పాటు చేసుకుంటున్న ఫారంపాండ్స్


వినుకొండ మండలం నడిగడ్డ, నీలగంగవరం సమీపంలో రైతులు సాగుచేస్తున్న బొప్పాయి పంట


అమరావతి : గాయత్రీ దేవిగా బాలచాముండికా అమ్మవారు


నరసరావుపేట : పాతూరు శ్రీ భీమలింగేశ్వర స్వామి దేవాలయంలో పార్వతీ అమ్మవారికి వైష్ణవి అలంకారం


పెదకాకాని : అన్నపూర్ణా దేవి అలంకారంలో భ్రమరాంబ అమ్మవారు

చెరువులకు కొత్తకళ

● సీఎస్ఆర్ నిధులతో అందమైన లేక్‌లుగా అభివృద్ధి ● కాజా తూర్పు చెరువుతో శ్రీకారం ● వీటి అభివృద్ధిపై లోకేశ్ ముద్ర

(మంగళగిరి, ఆంధ్రజ్యోతి)

అభివృద్ధిలో మంగళగిరి కొత్త పుంతలు తొక్కుతోంది. దశాబ్దాల తరబడి నిర్లక్ష్యానికి గురైన ఈ ప్రాంతానికి నారా లోకేశ్ రాకతో కొత్త కళ సంతరించుకుంది. నియోజకవర్గంలో ఉన్న చెరువులన్నింటినీ అత్యంత సుందరంగా తీర్చిదిద్దేందుకు మంత్రి లోకేశ్ ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారు. నిజానికి మరే నియోజకవర్గంలో లేనన్ని చెరువులు మంగళగిరిలో ఉన్నాయి. వాటిలో కొన్ని అన్యాక్రాంతమై పేదల నివాసాలకు ఆవాసాలుగా మారాయి. వాటిని పక్కన పెడితే.. ఇప్పటికీ అస్తవ్యస్తంగా ఉన్న చెరువులను గుర్తించి వాటిని అందంగా శోభాయమానంగా అభివృద్ధి చేస్తున్నారు. ముందుగా మంగళగిరి పరిసర ప్రాంతాలలో ఓ తొమ్మిది చెరువులను గుర్తించి వాటిని అభివృద్ధి చేసేందుకు కార్యాచరణ ఆరంభించారు. నిధుల సమస్య ప్రధాన అవరోధంగా మారడంతో దానిని అధిగమించేందుకు లోకేశ్ తన పరపతిని వినియోగించి ప్రసిద్ధ కంపెనీల నుంచి సీఎస్ఆర్ నిధులను తెచ్చి వాటి సాయంతో చెరువుల అభివృద్ధికి శ్రీకారం చుట్టారు.

తొలిగా కాజా చెరువుతో శ్రీకారం

తొలిగా కాజా చెరువును గుర్తించి దానిని అభివృద్ధి చేస్తున్నారు. కాజాలో జాతీయరహదారికి ఇరువైపులా రెండేసి చెరువులున్నాయి. వాటిలో తూర్పువైపున్న చెరువు 17.18 ఎకరాల విస్తీర్ణంలో ఉంది. దీనిని సెల్‌కాన్ సంస్థ వారి సీఎస్ఆర్ నిధులు రూ. 3 కోట్లను వెచ్చించి అభివృద్ధి చేస్తున్నారు. ఈ పనులను ఎంటీఎంసీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. ఈ చెరువులో పూడికతీత పనులను పూర్తిచేయడంతోపాటు దాని చుట్టూ 1.6 కిలోమీటర్ల మేర వాకింగ్ ట్రాక్‌ను ఏర్పాటు చేస్తున్నారు. దీంతోపాటే చెరువు చుట్టూ ఎంపిక చేసిన కొన్ని ప్రాంతాల్లో ఫెన్సింగ్ వేసి చిన్నారులు ఆడుకునేందుకు వీలుగా మైదానాలను అభివృద్ధి చేస్తున్నారు. యువత కోసం ఓపెన్ జిమ్‌ను ఏర్పాటు చేస్తున్నారు. చెరువు కట్టపై వాకింగ్ ట్రాక్‌కు వెలుపలివైపు పచ్చదనం పరిఢవిల్లేలా మొక్కలను నాటి వాటిమధ్య బల్లలను ఏర్పాటు చేస్తున్నారు. ప్రస్తుతానికి చెరువు అభివృద్ధి పనులు 70 శాతం వరకు పూర్తయ్యాయి. ఈ చెరువు అభివృద్ధి పనులతో కాజా గ్రామానికి ఓ సరికొత్త రూపు వచ్చింది.

మరో ఎనిమిదింటిని కూడా..

దీంతోపాటు మరో ఎనిమిది చెరువులను కూడా ఇదే తరహాలో అభివృద్ధి చేసేందుకు లోకేశ్ రంగం సిద్ధం చేశారు. కాజా జాతీయ రహదారికి పశ్చిమంగా ఉన్న మరో చెరువుతోపాటు చినకాకాని, నిడమర్రు, నవులూరు, ఆత్మకూరు, నులకపేట, పెనుమాక చెరువులను సంపూర్ణంగా అభివృద్ధి చేసి స్వచ్ఛ మంగళగిరిగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నారు.


కాజాలో అభివృద్ధి చేస్తున్న తూర్పు చెరువు


చెరువు చుట్టూ ఏర్పాటుచేస్తున్న వాకింగ్ ట్రాక్.. నాటిన చెట్లు

ఘనంగా దసరా మహోత్సవాలు

● ఆలయాల్లో అమ్మవారికి భక్తుల పూజలు

అమరావతి/నరసరావుపేట/పెదకాకాని, సెప్టెంబరు 24 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి జిల్లావ్యాప్తంగా దసరా శరన్నవరాత్రి మహోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. బుధవారం మూడో రోజు అమ్మవారు పలు ఆలయాల్లో గాయత్రీదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. అమరావతి బాలచాముండికా సమేత అమరేశ్వరాలయంలో అమ్మవారిని గాయత్రీ దేవిగా అలంకరించారు. అమ్మవారికి కుంకుమార్చన, చండీ హోమం నిర్వహించారు. నరసరావుపేట పాతూరులోని శ్రీ గంగాపార్వతి సమేత భీమలింగేశ్వర స్వామి దేవాలయంలో అమ్మవారికి వైష్ణవి అలంకారం చేశారు. పెదకాకాని మల్లేశ్వర స్వామి దేవస్థానంలో శ్రీ అన్నపూర్ణా దేవి అలంకారంలో శ్రీ భ్రమరాంబదేవి అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయాలకు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజల్లో పాల్గొంటున్నారు.

సీఆర్‌డీఏ భవనం రెడీ!

(7వ పేజీ తరువాయి)

భావించింది. 6.13 ఎకరాల విస్తీర్ణంలో.. తొలుత రూ.82 కోట్ల వ్యయంతో భవనాన్ని నిర్మించేలా కేపీపీ సంస్థకు కాంట్రాక్ట్ ఇచ్చారు. మధ్యలో వైసీపీ ప్రభుత్వంలో నిర్మాణ పనులు నిలిచిపోయాయి. అనంతరం కూటమి ప్రభుత్వం వచ్చాక 2024 అక్టోబరులో పనులు పునః ప్రారంభించారు. కాలతీతమై నిర్మాణ వ్యయం పెరిగిపోయింది. ఇంటీరియర్స్ వర్కులు కూడా కార్పొరేట్ కార్యాలయాలను తలదన్నే విధంగా ఉండాలన్న ఆకాంక్షతో రాష్ట్ర ప్రభుత్వం అదనంగా మరో రూ.160 కోట్లను మంజూరు చేసింది. దీంతో మొత్తం భవన నిర్మాణ వ్యయం రూ.240 కోట్లకు చేరింది.

ఎలివేషన్స్...అదుర్స్!

సీఆర్డీఏ భవన నిర్మాణాన్ని 3.62 ఎకరాల్లో చేపట్టారు. ముందర సుమారు రెండున్నర ఎకరాల విస్తీర్ణంలో పార్కింగ్, గ్రీనరీ పనులను చేపడుతున్నారు. భవనం ప్రవేశ ద్వారంపై అమరావతి గుర్తుగా ఇంగ్లీషు అక్షరం ఏ ప్రతిబింబించే విధంగా ప్రత్యేకంగా మెటల్ లోవర్స్ పానల్స్‌ను చాలా ఆకర్షణీయంగా ఏర్పాటు చేశారు. దీంతో పాటే భవనం చుట్టూ ఎలివేషన్ కోసం మరిన్ని మెటల్ లోవర్స్ ప్యానల్స్‌ను నిలువు కడ్డీల రూపంలో చూడముచ్చటగా ఏర్పాటు చేశారు. రాత్రివేళల్లో వీటిపై విద్యుద్దీపకాంతులు విరజిమ్మేలా ప్రత్యేక లైటింగ్ ఏర్పాట్లు చేశారు. ఇక భవనం చుట్టూ మెటల్ లోవర్స్‌కు మధ్య అడుగున్నర ఖాళీ వచ్చేలా క్యాట్వాక్‌ను ఏర్పాటు చేశారు. ఇందులో మొక్కలను పెంచడం ద్వారా మరింత లుక్ తేనున్నారు. భవనానికి వెనుకవైపు 46వేల కిలోలీటర్ల సామర్థ్యంతో కల మురుగునీటి శుద్ధి కేంద్రాన్ని ఏర్పాటుచేశారు.

ఏ అంతస్తులో.. ఏముంది..?

మొత్తం భవనం జీ+7 రూపంలో టెర్రస్‌తో కూడి ఉంది. ఒక్కో అంతస్తును 33 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మించారు. గ్రౌండు ఫ్లోర్‌లో రిసెప్షన్, ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్, బ్యాంకు, క్యాంటీన్ ప్రతిపాదించారు. మొదటి అంతస్తును పూర్తిగా సమావేశాల కోసం కేటాయించారు. ఇందు కోసం 250 సీటింగ్ సామర్థ్యంతో కూడిన ఓ సెమినార్ హాలు, 30 నుంచి 50 మంది పట్టే విధంగా నాలుగు కాన్ఫరెన్స్ హాళ్లు, ఓ డైనింగ్ హాలును నిర్మించారు. ఇక రెండో అంతస్తు నుంచి నాలుగో అంతస్తు వరకు ఉన్న మూడు ఫ్లోర్లు.. ఏపీ సీఆర్‌డీఏ కార్యకలాపాల కోసం వినియోగించాలని ప్రాథమికంగా నిర్ణయించారు. ప్రతిదానిలో 150 మంది వరకు సిబ్బంది పనిచేసేలా వర్కుస్టేషన్లు ఏర్పాటు చేశారు. బిల్డింగ్ మొత్తం ఏడు లిఫ్ట్‌లు ఏర్పాటు చేశారు. నాలుగేసి క్యాబిన్‌లు, ఫ్లోర్ ఇన్‌చార్జిగా వ్యవహరించే ఉన్నతాధికారి కోసం ప్రత్యేక చాంబర్ ఉంటుంది. మినీ మీటింగ్ హాళ్లను కూడా తీర్చిదిద్దారు. అయిదు, ఆరు ఫ్లోర్లను అమరావతి అభివృద్ధి సంస్థ (ఏడీసీ)కి కేటాయించే అవకాశం వుంది. ఏడవ అంతస్తులో మునిసిపల్ శాఖ మంత్రి క్యాబిన్, శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి, ఈఎస్‌సీ, డిజైన్ ఇంజనీరు చాంబర్లను చాలా అద్భుతంగా తీర్చిదిద్దారు. సిబ్బందికి వర్కు స్టేషన్ల వారీగా చాంబర్లు సిద్ధం చేశారు.

మా సమస్యలు పరిష్కరించండి మహాప్రభో..!

● అధికారుల చుట్టూ తిరుగుతూ రాజధాని రైతుల అగచాట్లు

గుంటూరు, సెప్టెంబరు 24 (ఆంధ్రజ్యోతి): రాజధాని అమరావతి నిర్మాణానికి 28 వేల మంది రైతులు 33,400 ఎకరాల భూములి చ్చారు. ప్రతిగా రిటర్నబుల్ ప్లాట్లను ప్రభుత్వం కేటాయించింది. అయితే రాజధానిలో అతికొద్దిమంది వివిధ కారణాల చేత ల్యాండ్ పూలింగ్‌కు తమ భూమిని ఇవ్వలేదు. గత టీడీపీ ప్రభుత్వంలో భూ ములిచ్చిన రైతులకు ఈ- లాటరీ ద్వారా ప్లాట్ల కేటాయింపు చేశారు. సుమారు 150 మంది రైతులకు ల్యాండ్ అక్విజేషన్ (భూ సేకరణ) జరగని భూముల్లో ప్లాట్ల కేటాయింపు చేశారు. ఈ తప్పిదం వల్ల అక్కడ ప్లాట్లు వచ్చిన రైతుల పరిస్థితి రెంటికి చెడ్డ రేవడిలా తయారయింది. జరిగిన పొరపాటును సరిచేయమని రైతులు సీఆర్‌డీఏ అధికారుల చుట్టూ తిరుగుతున్నప్పటికీ నేటికీ వారి సమస్య తీరలేదు. ల్యాండ్ అక్విజేషన్ చేయని భూమిలో ప్లాట్ల కేటాయింపు జరిగిన రైతులు వాటిని అమ్ముకోవడానికి వీలు లేకపోవటంతో అవస్థలు పడుతు న్నారు. అంతేకాకుండా అభివృద్ధి చేసుకోవడానికి కూడా అవకాశం లేకుండా పోయింది. అదే విధంగా కొంత మంది రైతులకు వీధి పోట్లు ఉన్న ప్లాట్లను కేటాయించారు. వాస్తు రీత్యా వాటిని మార్చమని ఆ రైతులు కూడా అధికారుల చుట్టూ తిరుగుతున్నారు. మరి కొంతమంది రైతులకు పరిష్కారం కానీ దేవాదాయ భూములలో ప్లాట్లు కేటాయించారు. దీనిపై తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు మొరపెట్టుకున్నప్పటికీ ఈ సమస్యా పరిష్కా రం కాలేదు. రాజధాని అమరావతి రైతులకు పూర్తి న్యాయం చేసే విధంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని సీఎం చంద్రబాబు పదేపదే చెబుతున్నప్పటికీ అధికారులు మాత్రం తమ సమస్యలను పరిష్కరించట్లేదని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత వైసీపీ ప్రభుత్వం రాజధానికి భూములిచ్చిన రైతులను అనేక రకాలుగా వేధింపులకు గురి చేయడమే కాకుండా అభివృద్ధి లేకుండా చేసింది. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత తమ సమస్యలు పరిష్కారమవుతాయని భావించినా అడుగు ముందుకు పడటం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల కలెక్టర్ల సమా వేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు వారినుద్దేశించి మాట్లాడుతూ, ప్రజాస మస్యలను సత్వరమే పరిష్కరించేందుకు మానవీయ కోణంలో వ్యవహరించాలని అధికారులకు సూచించారు. అయినప్పటికీ రైతులు అధికారుల చుట్టూ తిరుగుతున్నా వారి సమస్యలను పరిష్కరించట్లేదు.

భూసేకరణ చేయని చోట ప్లాటు కేటాయించారు

● కాటా అప్పారావు, తుళ్ళూరు రైతు



రిటర్నబుల్ ప్లాటు 2400 గజాలు ఉంది. అది రాజధానికి భూ మి ఇవ్వని (భూ సేకరణ చేయాల్సిన) ప్రదేశంలో కేటాయించారు. మార్చమని సీఆర్‌డీఏను కోరుతున్నాను. లేదా ప్లాటు కేటాయించిన ప్రదేశంలోని భూమిని ల్యాండ్ అక్విజేషన్ కింద తీసుకుంటే మార్చాల్సిన అవసరం ఉండదు. అదైనా చేయాలని సీఆర్‌డీఏ అధికారులను కోరుతున్నాను

9 సంవత్సరాలుగా తిరుగుతున్నా పట్టించుకోవట్లేదు

● లంకా సుధాకరరావు, వెంకటపాలెం గ్రామ రైతు



రాజధానికి 13 ఎకరాల 65 సెంట్ల భూమి ఇచ్చాం. నాలుగు భాగాలు రిటర్న్ ప్లాట్లు ఇచ్చారు. అవి కృష్ణాయపాలెం వెళ్ళేదారిలో డ్రైనేజీ ప్రదేశంలో ఉన్నాయి. వాటిని మార్చమని 9 సంవత్సరాల నుంచి సీఆర్‌డీఏ అధికారుల చుట్టూ తిరుగుతున్నాను. ఇంత వరకు చర్యలు తీసుకోలేదు. ఇప్పటికైనా వెంటనే స్పందించి ప్లాట్లు వేరే చోట కేటాయించాలి.

సార్లు.. సంబరం

(7వ పేజీ తరువాయి)

కేంద్రాలను ఆర్‌జేడీ లింగేశ్వరరెడ్డి, డీఈవో తదితరులు పరిశీలించారు.

నరసరావుపేటలో కర్నూలువాసులకు విడిది

కర్నూలు జిల్లా నుంచి వచ్చిన డీఎస్సీ అభ్యర్థులతో పాటు వారి కుటుంబ సభ్యులు సుమారు నాలుగు వేల మంది ఆర్టీసీ బస్సుల్లో బుధవారం రాత్రి నరసరావుపేటకు చేరుకున్నారు. వీరి బస కోసం 18 కేంద్రాలను ఏర్పాటు చేశారు. ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలకు సంబంధించిన వసతిగృహాల్లో వీరు వసతి పొందుతున్నారు. ఇక్కడ రాత్రి భోజనం, గురువారం ఉదయం అల్పాహారం తదితరాలను ఏర్పాటు చేశారు. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లను డీఈవో చంద్రకళ పర్యవేక్షిస్తున్నారు. ప్రతీ కేంద్రంలో ఏర్పాట్ల కోసం ఎంఈవో, హెచ్‌ఎంలను నియమించారు. గురువారం ఉదయం ఇక్కడి నుంచి వెలగపూడి సభకు బయల్దేరనున్నారు. పల్నాడు జిల్లా నుంచి నియామక పత్రాలను అందుకునేందుకు ఉపాధ్యాయులు తరలివెళ్లనున్నారు.

వలంటీర్లు సమాజాభివృద్ధికి పనిచేయాలి: వీసీ



ఎన్ఎస్ఎస్ వ్యవస్థాపక దినోత్సవంలో మాట్లాడుతున్న తాత్కాలిక వీసీ గంగాధరరావు

ఏఎన్‌యూ, సెప్టెంబరు 24 (ఆంధ్రజ్యోతి): ఎన్ఎస్ఎస్ వలంటీర్లు సమాజాభివృద్ధి లక్ష్యంగా పనిచేయాలని ఏఎన్‌యూ తాత్కాలిక వీసీ ఆచార్య గంగాధరరావు సూచించారు. ఏఎన్‌యూలో నేషనల్ సోషల్ సర్వీస్ (ఎన్ఎస్ఎస్) సమన్వయకర్త ఆచార్య దివ్యతేజోమూర్తి ఆధ్వర్యంలో బుధవారం ఎన్ఎస్ఎస్ వ్యవస్థాపన దినోత్సవం జరిగింది. ఈ సందర్భంగా వీసీ గంగాధరరావు మాట్లాడుతూ వలంటీర్లు గ్రామాలలో అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహించాలని, సమస్యలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ పరిష్కారం చూపాలన్నారు. ఏఎస్ఎస్ఐఎస్‌టీ స్వచ్ఛంద సేవా సంస్థ సంచాలకులు రంగారావు మాట్లాడుతూ వలంటీర్లు స్వచ్ఛంద సంస్థల సమన్వ యంతో సేవా కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. వలంటీర్లకు నిర్వహించిన వ్యాస రచన, డిబేట్ పోటీల్లో విజేతలకు వీసీ గంగాధరరావు ధ్రువపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో రెక్టార్ శివరాంప్రసాద్, సమన్వయ కర్త దివ్యతేజోమూర్తి, సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ వీరయ్య, ఓఎస్డీ రవికుమార్ పాల్గొన్నారు.

పల్నాడు వార్తలు

◆ నరసరావుపేట ◆ వినుకొండ ◆ చిలకలూరిపేట

మున్సిపల్ కమిషనర్ ఆకస్మిక తనిఖీ

నరసరావుపేట రూరల్, సెప్టెంబరు 24 (ఆంధ్రజ్యోతి): నరసరావుపేట మున్సిపల్ కమిషనర్ జస్వంతరావు బుధవారం పట్టణంలో వివిధ వార్డులలో ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చట్ట నిబంధనలకు విరుద్ధంగా బహిరంగ ప్రదేశాలలో చెత్తని వేసిన వ్యాపార సంస్థల వారికి రూ.1400 జరిమానా విధించారు. ఈ సందర్భంగా కమిషనర్ జస్వంతరావు మాట్లాడుతూ చట్టాన్ని ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకునేందుకు ప్రతి వార్డు శానిటేషన్ సెక్రటరీలు, మేస్త్రీలు తమ వార్డుల పరిధిలో శుభ్రత కోసం చర్యలు చేపట్టాలన్నారు. బహిరంగంగా చెత్త వేసే వారందరిపై, చెత్తను తగలబెట్టే వారిపై చర్యలు తీసుకోవాలని ఆయన సిబ్బందికి స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు.

రూ.17.50లక్షల ఎల్‌వోసీలు అందజేత

వినుకొండ టౌన్, సెప్టెంబర్ 24(ఆంధ్రజ్యోతి): మండలంలోని ఇద్దరికి రూ.17 లక్షల 50వేలు ముందస్తు వైద్య ఖర్చుల నిమిత్తం మంజూరైన ఎల్‌వోసీ పత్రాలను అమరావతిలోని చీఫ్ విప్ చాంబర్‌లో జీవీ ఆంజనేయులు బుధవారం అందజేశారు. వినుకొండ మండలం విఠంరాజుపల్లి గ్రామానికి చెందిన వజ్రాల రామకృష్ణారెడ్డి, కోరాకుల మల్లేశ్వరి కుమార్తె అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఆస్పత్రుల్లో చికిత్స పొందుతూ ఆపరేషన్ నిమిత్తం సాయంకోసం జీవీ ఆంజనేయులును సంప్రదించగా స్పందించి ఆయన సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకువెళ్లి ఇద్దరికి రూ.17లక్షల 50వేలు ముందస్తు వైద్య ఖర్చుల నిమిత్తం ఎల్‌వోసీలు మంజూరు చేయించి అందజేశారు.

యువ న్యాయవాదికి సన్మానం

నరసరావుపేట లీగల్, సెప్టెంబరు 24(ఆంధ్రజ్యోతి): పట్టణానికి చెందిన యువ న్యాయవాది రవి గాంధీ నేషనల్ అడ్వకేట్స్ క్రికెట్ టోర్నమెంట్‌కు ఎంపికైనట్లు న్యాయవాద సంఘ అధ్యక్షుడు సుబ్బారావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయనను న్యాయవాద సంఘసభ్యులు ఘనంగా సత్కరించినట్లు ఆయన తెలిపారు. గాంధీ ఈ నెల 29నుంచి అక్టోబరు 2 వరకు ఢిల్లీలో జరిగే ఆలిండియా అడ్వకేట్స్ క్రికెట్ టోర్నమెంట్‌లో ఆడనున్నట్లు తెలిపారు.

మద్యం దుకాణాల్లో తనిఖీలు

ఈపూరు, సెప్టెంబరు 24(ఆంధ్రజ్యోతి): మండలంలోని ముప్పాళ్ళ, ఈపూరు, కొండ్రముట్ల గ్రామాలలోని మద్యం దుకాణాలను ఈపూరు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ సీఐ డీ వెంకటేశ్వర్లు బుధవారం తనిఖీ చేశారు. స్టాక్ రిజిష్టర్లు పరిశీలించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు ఉంటాయన్నారు.


విజయవాడలో ఇరిగేషన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పెమ్మసాని నాగేశ్వరరావును సన్మానిస్తున్న చీఫ్ విప్, ఎమ్మెల్యే జీవీ

ఇరిగేషన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పెమ్మసాని నాగేశ్వరరావుకు సత్కారం

బొల్లాపల్లి, సెప్టెంబరు 24 (ఆంధ్రజ్యోతి): విజయవాడలోని ఏపీ ఇరిగేషన్ కార్యాలయంలో జరిగిన ప్రమాణ స్వీకారానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రభుత్వ చీఫ్ విప్, జీవీ ఆంజనేయులు పెమ్మసాని నాగేశ్వరరావును పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. సన్మాన కార్యక్రమానికి బొల్లాపల్లి, వినుకొండ, నూజెండ్ల నుంచి టీడీపీ కార్యకర్తలు భారీగా తరలివెళ్ళారు. ఈ సందర్భంగా జీవీ ఆంజనేయులు మాట్లాడుతూ పార్టీలో కష్టపడి పనిచేసిన వారికి పదవులు వస్తాయన్నారు. ఈ సందర్భంగా ఇరిగేషన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌ను అభివృద్ధి పథంలో నడిపించాలని నాగేశ్వరరావుకు సూచించారు. ఈ సందర్భంగా పెమ్మసాని నాగేశ్వరరావు జీవీ ఆంజనేయులు, జీడీసీసీ బ్యాంక్ ఛైర్మన్ మక్కెన మల్లికార్జునరావులు ఘనంగా సన్మానించి అభినందించారు.

రొంపిచర్ల పీహెచ్‌సీలో డిప్యూటీ డీఎంహెచ్‌వో తనిఖీ


ఆస్పత్రిలో బెడ్లను పరిశీలిస్తున్న డిప్యూటీ డీఎంహెచ్‌వో

రొంపిచర్ల, సెప్టెంబరు 24(ఆంధ్రజ్యోతి): రొంపిచర్లలోని పీహెచ్‌సీని డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ పద్మావతి బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రిజిస్టర్లను పరిశీలించారు. ఆస్పత్రి పరిధిలో చేపడుతున్న కార్యక్రమాల గురించి వైద్యాధికారి జగన్ నరసింహారెడ్డిని అడిగి తెలుసుకున్నారు. జ్వరాలు ప్రబలుతున్న నేపథ్యంలో వైద్య శిబిరాలు ఏర్పాటుచేయాలని ఆదేశించారు. గర్భిణులకు డెలివరీ చేసేందుకు ఏర్పాట్లు చేయాలన్నారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలి

● ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు సుబ్బారావు

నరసరావుపేట టౌన్, సెప్టెంబరు 24(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ శాఖలలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీచేయాలని, నిరుద్యోగ భృతి అమలుచేయాలని ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు మహంకాళీ సుబ్బారావు డిమాండ్ చేశారు. బుధవారం ఏఐవైఎఫ్ పల్నాడు జిల్లా సమితి ఆధ్వర్యంలో రాష్ట్రంలో నిరుద్యోగుల సమస్యలు పరిష్కారం చేయాలని కోరుతూ కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసన తెలిపి కలెక్టర్ కృతికాశుక్లాకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మహంకాళీ సుబ్బారావు మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు ఎన్నికలముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలన్నారు. జిల్లాలో ఖాళీగా ఉన్న ఎస్సీ, ఎస్టీ బ్యాక్‌లాగ్ పోస్టులను భర్తీచేయాలని, ప్రభుత్వ శాఖలలో పోస్టులపై వెంటనే శ్వేతపత్రం విడుదల చేయాలన్నారు. విశ్వవిద్యాలయాలలో ఖాళీగా ఉన్న అధ్యాపక, నాన్‌టీచింగ్ పోస్టులు భర్తీచేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు నాగేశ్వరరావు, నాయకులు అంజిరెడ్డి, మరియబాబు, పొట్టిపోగు సైదారావు, దయాకర్, అవినాష్, హర్షవర్దన్, దేవరకొండ గోపి, యు.రాజు, కోయ్య శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ఎంఏఎం ఫార్మసీలో ఎన్‌ఎస్‌ఎస్ డే

నరసరావుపేట టౌన్, సెప్టెంబరు 24 (ఆంధ్రజ్యోతి): స్థానిక ఎంఏఎం ఫార్మసీ కళాశాలలో బుధవారం ఎన్ఎస్ఎస్ 56వ వ్యవస్థాపక డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఎలోక్యూషన్, క్విజ్, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ కార్యక్రమాలు విద్యార్థులలో సామాజిక బాధ్యతా భావం, జ్ఞానం, సేవా స్ఫూర్తిని పెంపొందించడంలో దోహదం చేస్తాయని ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్‌లు డాక్టర్ రాజిని, నాగలక్ష్మి, షలీమ్‌రాజు తెలిపారు. వేడుకలలో పాల్గొన్న విద్యార్థులను ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.ప్రసాదరావు, ఛైర్మన్ ఎంఆర్ శేషగిరిరావు అభినందించారు.


వ్యాసరచన పోటీలలో పాల్గొన్న విద్యార్థులు

ఆకట్టుకుంటున్న అమ్మవారి అలంకారాలు

నరసరావుపేట, సెప్టెంబరు 24 (ఆంధ్రజ్యోతి): నరసరావుపేటలోని దేవాలయాల్లో దసరా ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. అమ్మవారికి విశేష అలంకారాలు చేస్తున్నారు, అలంకారాలు ఆకట్టుకునేలా ఉన్నాయి. భక్తులు పెద్ద ఎత్తున ఆలయాలకు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజల్లో పాల్గొంటున్నారు. పాతూరులోని శ్రీ గంగాపార్వతి సమేత భీమలింగేశ్వరస్వామి దేవాలయంలో బుధవారం అమ్మవారికి వైష్ణవి అలంకారం చేశారు. శ్రీశృంగేరి శంకరమఠంలో శారదాదేవి అమ్మవారికి కౌమారి అలంకారం చేశారు. సత్తెనపల్లి రోడ్డులోని శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి దేవస్థానం, పాతూరు, రామిరెడ్డిపేటలోని శ్రీచౌడేశ్వరి దేవాలయాలు, నవోదయనగర్, ప్రధాన రహదారిలోని మహాలక్ష్మి చెట్ల వద్ద దసరా ఉత్సవాలను నిర్వహిస్తున్నారు.

● వినుకొండ: పట్టణంలోని బోసు బొమ్మసెంటర్ వద్ద శ్రీవాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో అమ్మవారు ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. బాలికలతో ప్రత్యేక భరతనాట్యం, కల్యాణ మండపం ఆవరణలో 350మంది మహిళలతో కుంకుమార్చనలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు జొన్నలగడ్డ బాబ్జి, గౌరవ అధ్యక్షుడు తాతా వెంకట సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి పెరుమాళ్ళ అమర్నాథ్, రెడ్డి నగేష్‌బాబు, కోశాధికారి పెండ్యాల సురేష్, కొల్లిపర వెంకట నాగేశ్వరరావు, సదావర్తి సంఘం కమిటీసభ్యులు పాల్గొన్నారు. అదేవిధంగా ఏనుగుపాలెం రోడ్డులోని అంకాలమ్మ తల్లి దేవస్థానంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎన్ఎస్‌పీ కాలనీలోని లలితాంబిక ఆలయంలో మహిళలు పెద్దసంఖ్యలో పాల్గొని భక్తి కీర్తనలతో పూజలు నిర్వహించారు.

● రొంపిచర్ల: రొంపిచర్ల అమ్మవారి దేవస్థానంలో అమ్మవారు వైష్ణవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. విప్పర్లలో కామాక్షి అమ్మవారు అన్నపూర్ణాదేవి అలంకారంలో భక్తులకు దర్శన మిచ్చారు. వాసవి అమ్మవారి ఆలయంలో జరిగిన రుద్రాభిషేక పూజల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. రొంపిచర్లలోని చౌడేశ్వరిదేవి, శంకర స్వామి, వడ్లమూడివారిపాలెంలోని నీలకంఠేశ్వరస్వామి, సంతగుడిపాడు, గోగులపాడు గ్రామాల్లోని వెంకటేశ్వరస్వామి, చంద్రమౌళీశ్వర స్వామి, పరగటిచర్ల, మాచవరం గ్రామాల్లోని రామలింగేశ్వర స్వామి, వీరవట్నంలోని పోలేరమ్మ తల్లి, అన్నవరప్పాడులోని అంకమ్మ తల్లి ఆలయాల్లో దేవీ నవరాత్రులు వైభవంగా జరుగుతున్నాయి. ఆలయాల్లో జరిగిన కుంకుమ పూజల్లో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. సాయంత్రం భజన కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు.


శావల్యాపురం: గంటవారి పాలెంలో అన్నపూర్ణా దేవిగా అమ్మవారు..


నరసరావుపేటలోని శ్రీ కళ్యాణ సుందరేశ్వర స్వామి ఆలయంలో పార్వతీ దేవిగా..


రొంపిచర్ల: అన్నపూర్ణాదేవిగా విప్పర్ల కామాక్షిదేవి..


కౌమారి అలంకారంలో నరసరావుపేట వాసవి కన్యకాపరమేశ్వరి..


బొల్లాపల్లి: వెల్లటూరు వేణుగోపాల స్వామి దేవాలయంలో పూజల్లో పాల్గొన్న గజ్జవల్లి సుబ్బారావు కుమారులు

● నరసరావుపేట రూరల్: నరసరావుపేట మండలం ఎస్ఎఫ్‌పాలెంలో మహంకాళి అమ్మవారిని అన్నపూర్ణాదేవిగా భక్తులకు దర్శనం ఇచ్చారు. కోటప్పకొండ భువనేశ్వరి సమేత నీలకంఠేశ్వర స్వామి ఆలయంలో అమ్మవారు శ్రీగౌరీదేవిగా, నరసరావుపేట మండలం లింగంగుంట్లలో అయ్యప్ప స్వామి ఆలయంలో అమ్మవారు చంద్రఘంటాదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు.

● ఈపూరు: కొచ్చర్ల శివాలయంలో పార్వతీ దేవికి అన్నపూర్ణదేవి అలంకారం చేశారు.

● శావల్యాపురం: మండలంలోని మతుకుమల్లి రామాలయంలో, శావల్యాపురంలోని నీలంపాటి అమ్మవారి దేవాలయంలో, గంటవారిపాలెం సమీపంలోని లక్ష్మీతిరుపతమ్మ, మావురాల ఎల్లమ్మతల్లి దేవాలయాల్లో ఏర్పాటుచేసిన కనకదుర్గమ్మ విగ్రహాలకు బుధవారం అన్నపూర్ణాదేవిగా అలంకారం చేశారు.

● బొల్లాపల్లి: మండంలోని వెల్లటూరు, పేరూరుపాడు, బొల్లాపల్లి, రేమిడిచర్ల గ్రామాల్లో దేవీ నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. వెల్లటూరులోని వేణుగోపాలస్వామి శివాలయంలో గజ్జవల్లి సుబ్బారావు కుమారులు ప్రసాదు, మునీశ్వరరావు, పవన్ దంపతులు స్వామి వారికి పట్టు వస్త్రాలను సమర్పించారు. ఈ సందర్భంగా అమ్మవారిని అన్నపూర్ణాదేవిగా అలంకరించారు. భక్తులకు ప్రసాదాల పంపిణీతో పాటు బహుమతులను అందజేశారు. పూజా కార్యక్రమాలను శ్రీకంఠంరాజు యోగేశ్వరరావు, కారంపూడి అనంతాచార్యులు, చక్రపాణి, విజయ్, పిన్నెల్లి రామకృష్ణ తదితరులు ఆయా దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

● నూజెండ్ల: నూజెండ్ల, వీ అప్పాపురం చెన్నకేశవస్వామి, కాశీవిశ్వేశ్వరాలయం, రవ్వవరం శ్రీ వెంకటేశ్వర జగన్మాత పీఠంలో శరన్నవరాత్రి ఉత్సవాలు బుధవారం భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. అన్నపూర్ణాదేవిగా, గాయత్రిదేవిగా పూజలు అందుకున్నారు. కార్యక్రమాల్లో భక్తులు అత్యధికంగా పాల్గొని అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు.

సమస్యల పరిష్కారానికి వేగంగా స్పందించండి

● మునిసిపల్ సమీక్షలో ప్రత్తిపాటి

చిలకలూరిపేట, సెప్టెంబరు 24(ఆంధ్రజ్యోతి): మునిసిపల్ అధికారులు, సిబ్బంది నిర్లక్ష్యం వీడి ప్రజాసమస్యల పరిష్కారంలో వేగంగా స్పందించి, ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా నడుచుకోవాలని ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. మున్సిపల్, పట్టణాభివృద్ధి శాఖల పనితీరుపై కౌన్సిల్‌హాలులో బుధవారం సమీక్షించి పట్టణాభివృద్ధికి విధివిధానాలపై అధికారులకు పలు సూచనలు చేశారు. పారిశుధ్యం, తాగునీరు, వీధిదీపాలు, రోడ్లు, డ్రైనేజీల పనులు వేగంగా జరగాలని సూచించారు. సమావేశంలో మున్సిపల్ ఛైర్మన్ షేక్ రఫాని, మున్సిపల్ కమిషనర్ పి.శ్రీహరిబాబు, డీఈ అబ్దుల్ రహీమ్, పలువురు కౌన్సిలర్లు పాల్గొన్నారు.


సమీక్ష మాట్లాడుతున్న ఎమ్మెల్యే ప్రత్తిపాటి, పాల్గొన్న మునిసిపల్ అధికారులు, సిబ్బంది

అత్యాచారం కేసు నమోదు

నరసరావుపేట లీగల్, సెప్టెంబర్ 24, (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని ఓ ప్రైవేటు సంస్థలో పనిచేస్తున్న దొనకొండకు చెందిన ఎండ్లూరి చిన్నరాజుపై మొదటి పట్టణ పోలీస్‌స్టేషన్లో అత్యాచారం కేసు నమోదైంది. మొదటి పట్టణ పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గుంటూరు జిల్లాలోని ఓ గ్రామానికి చెందిన యువతితో నిందితుడు పరిచయం పెంచుకున్నాడు. పెళ్లి చేసుకుంటానని నమ్మించి అత్యాచారానికి పాల్పడ్డాడు. ప్రస్తుతం అతను వేరే పెళ్లి చేసుకోవడానికి ప్రయత్నిస్తుండగా బాధితురాలు దొనకొండకు వెళ్లి అక్కడ పోలీస్ స్టేషన్‌లో జీరో ఎఫ్ఐఆర్ నమోదు చేయించింది. తదుపరి సదరు కేసు నరసరావుపేట మొదటి పట్టణ పోలీస్ స్టేషన్‌కి బదిలీ అయింది. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

రావిపాడులో నేపాల్ కార్మికుడు మృతి

రావిపాడు(నరసరావుపేట రూరల్), సెప్టెంబరు 24 (ఆంధ్రజ్యోతి): మండలంలోని రావిపాడులో ఓ ప్రీకాస్ట్ వాల్ కంపెనీలో పనిచేస్తున్న నేపాల్ కార్మికుడు ప్రమాదవశాత్తూ గోడపైనుంచి పడి మృతిచెందిన సంఘటన బుధవారం జరిగింది. నరసరావుపేట రూరల్ ఎస్ఐ కిషోర్ తెలిపిన వివరాల ప్రకారం నేపాల్ దేశానికి చెందిన యువకులు రావిపాడులోని ఓ ప్రైవేటు కంపెనీలో పనిచేసున్నారు. నరసరావుపేట పట్టణంతో పాటుగా చుట్టుపక్కల గ్రామాలలో ప్రీకాస్ట్ వాల్ నిర్మాణాలను చేస్తున్న కంపెనీలో పనిచేస్తున్న నేపాల్ యువకుడు నితీష్ (32) బుధవారం సాయంత్రం విధుల నుంచి రూమ్‌కు వచ్చి రూమ్ తాళం అందుబాటులో లేకపోవడంతో గోడదూకి రూమ్‌లోకి ప్రవేశించేందుకు ప్రయత్నించడంతో గోడపైనుంచి జారిపడి తలకు తీవ్రమైన గాయాలయ్యాయి. తోటి కూలీలు వచ్చే సమయానికి నితీష్ విగతజీవిగా పడిఉండటంతో వెంటనే నరసరావుపేటలోని ఓ ప్రైవేటు వైద్యశాలకు తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. సంఘటనా స్థలాన్ని పరిశీలించిన ఎస్ఐ కిషోర్ కేసు మోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. పోస్టు మార్టం అనంతరం మృతదేహాన్ని నేపాల్‌కు తరలించనున్నట్లు కంపెనీ ప్రతినిధులు తెలిపారు.

మ్యాజిక్ డ్రెయిన్‌లతో పారిశుధ్యం మెరుగు

● డ్వామా పీడీ సిద్ద లింగమూర్తి

ఈపూరు, సెప్టెంబరు 24(ఆంధ్రజ్యోతి): మ్యాజిక్ డ్రెయిన్‌ల నిర్మాణం వలన పారిశుధ్యం మెరుగవుతుందని, దీంతో దోమల నివారణ జరుగుతుందని డ్వామా పీడీ సిద్దలింగమూర్తి అన్నారు. మండలంలోని గుండేపల్లిలో మ్యాజిక్ డ్రెయిన్‌ల నిర్మాణాన్ని బుధవారం పీడీ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలోని సైడ్ కాలువలు ఉన్న ప్రతిచోట వీటి నిర్మాణం జరుగుతుందన్నారు. వీటివల్ల శుభ్రతతోపాటు భూగర్భ జలాలు పెరుగుతాయన్నారు.కార్యక్రమంలో సర్పంచ్ ఏడుకొండలు, మల్లికార్జున, ఏపీవో పుష్పరాజ్, టీఏ రోజా, ఏ కోటేశ్వరరావు, కిశోర్ పాల్గొన్నారు.

బంగారు కుటుంబాల్లో సమస్యలు నమోదు చేయాలి

శావల్యాపురం: పీ4 విధానంలో భాగంగా మండలంలోని 15 గ్రామ పంచాయతీల్లో గుర్తించిన బంగారు కుటుంబాలను పీఎస్‌లు, సచివాలయ ఉద్యోగులు క్షేత్రస్థాయిలో కలసి వారి అవసరాలు నమోదు చేయాలని వినుకొండ నియోజకవర్గ పీ4 స్పెషల్ ఆఫీసర్, డ్వామా పీడీ సిద్ధ లింగమూర్తి అన్నారు. శావల్యాపురం ఎంపీడీవో కార్యాలయంలో పీ4 విధివిధానాలపై బుధవారం సిబ్బందికి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. బంగారు కుటుంబాలను పంచాయతీ కార్యదర్శులు ప్రతి 10రోజులకు ఒకసారి కలసి వారిని పర్యవేక్షణ చేయాలన్నారు. ఇన్‌చార్జి ఎంపీడీవో సుగుణ, రిసోర్స్‌పర్సన్‌లు సుజాత, అరుణ భారతి తదితరులు పాల్గొన్నారు.



శావల్యాపురం: పీ4పై అవగాహన కల్పిస్తున్న డ్వామా పీడీ లింగమూర్తి

చీడ పీడల నివారణతో అధిక దిగుబడి

● డాట్ శాస్త్రవేత్త డాక్టర్ నగేష్

ఈపూరు, సెప్టెంబరు 24 (ఆంధ్రజ్యోతి): పంటలకు ఆశించే చీడపీడలను సకాలంలో నివారిస్తే అధిక దిగుబడులు సాధించవచ్చునని డాట్ శాస్త్రవేత్తలు డాక్టర్ ఎం.నగేష్, డాక్టర్ పీవీ సత్యగోపాల్ అన్నారు. మండలంలోని కొండ్రముట్లలో వరిపొలాలను బుధవారం వ్యవసాయ అధికారులతో కలిసి పరిశీలించారు. వరికి ఆకుచుట్టుపురుగు ఆశించినట్లు గుర్తించారు. వరిపొలాలను పరిశీలించినవారిలో ఏవో ఆర్.రామారావు ఉన్నారు.

● శావల్యాపురం: వరి పంటకు రైతులు సకాలంలో సస్యరక్షణ చేయడంతో అధిక దిగుబడులు సాధించవచ్చని డీఏటీ సైంటిస్ట్ డాక్టర్ నగేష్ తెలిపారు. శావల్యాపురంలోని వరిపొలాలను వ్యవసాయాధికారులతో కలసి బుధవారం పరిశీలించారు. డ్రంసీడర్ ద్వారా వేసిన వరిపైరు చూసి ఆకుచుట్టు పురుగును, దాని లక్షణాలను గుర్తించారు. సైంటిస్టు డాక్టర్ సత్యగోపాల్, వినుకొండ ఏడీ ఏ రవికుమార్, ఇన్‌చార్జి ఎంఏవో రామారావు, వీఏఏ వెంకాయమ్మపాల్గొన్నారు.

● వినుకొండ టౌన్: మండలంలోని చీకటీగలపాలెంలో పొలంపిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా డాట్ శాస్త్రవేత్తలు నగేష్, సత్యగోపాల్, ఏవో జి.వరలక్ష్మి వరిపొలాన్ని పరిశీలించి ఆకుముడత నివారణ చర్యలు వివరించారు. కార్యక్రమంలో ఏఈవో ఆరీఫ్, వీఏఏ పురుషోత్తమరెడ్డి పాల్గొన్నారు

● యడ్లపాడు: మండలంలోని తిమ్మాపురం ఆర్ఎస్‌కేలో పొలం పిలుస్తోంది కార్యక్రమం జరిగింది. నరసరావుపేట ఏడీఏ కె.శ్రీనివాసరావు, ఏవో హరిప్రసాద్‌లు రైతులతో కలసి పత్తి పొలాలు పరిశీలించారు. అనంతరం ఆర్ఎస్‌కేలో సమావేశమై గులాబీరంగు పురుగునివారణ చర్యలు, నల్లబర్లీ పొగాకు సాగుపై నిషేధం గురించి వివరించారు. అంతేగాకుండా తెల్లబర్లీ, వర్జీనియా రకం పొగాకుసాగు చేయదలచిన రైతులు కంపెనీ నుంచి అగ్రిమెంట్ తీసుకుని సాగుచేయాలన్నారు. కౌలు రైతులు తప్పనిసరిగా సీసీఆర్‌సీ కార్డులు తీసుకోవాలని, ఈ-క్రాప్ నమోదుచేయించుకోవాలన్నారు. కార్యక్రమంలో ఆర్ఎస్‌కే సహాయకుడు షేక్ బిలాల్, అనుపమ, శ్రీనివాస్ పాల్గొన్నారు.


కొండ్రముట్లలో వరి పొలాలను పరిశీలిస్తున్న డాట్ శాస్త్రవేత్తలు, వ్యవసాయాధికారులు

ఏఎంరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో ఎన్‌ఎస్‌ఎస్ డే

నరసరావుపేట టౌన్, సెప్టెంబరు 24 (ఆంధ్రజ్యోతి): స్థానిక ఏఎంరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం ఎన్ఎస్ఎస్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బీటెక్, డిప్లొమో విద్యార్థులు కళాశాల ప్రాంగణంలో స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల కార్యదర్శి అట్లూరి శాంతి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ స్వచ్ఛత, పర్యావరణ పరిరక్షణకు అందరూ కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ఇంజనీరింగ్ ప్రిన్సిపాల్ డాక్టర్ సీహెచ్ మల్లికార్జున, డిప్లొమో ప్రిన్సిపాల్ డాక్టర్ కే కృష్ణారెడ్డి, అన్ని విభాగాల హెచ్‌వోడీలు, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



స్వచ్ఛత కార్యక్రమంలో ఏఎంరెడ్డి బీటెక్, డిప్లొమో విద్యార్థులు

కృష్ణవేణి డిగ్రీ కళాశాలలో ఏఐ టూల్స్‌పై వర్క్‌షాప్

నరసరావుపేట టౌన్, సెప్టెంబరు 24 (ఆంధ్రజ్యోతి): స్థానిక కృష్ణవేణి డిగ్రీ కళాశాలలో బీఎస్సీ కంప్యూటర్ సైన్స్ విద్యార్థులకు రెండు రోజులపాటు నిర్వహించి ఏఐ టూల్స్ వర్క్‌షాప్ ముగిసిందని బుధవారం ప్రిన్సిపాల్ నాతాని వెంకటేశ్వర్లు తెలిపారు. మ్యాజిక్ బస్సు ఆధ్వర్యంలో ఏఐ టూల్స్‌పై వర్క్‌షాప్ నిర్వహించారు. మ్యాజిక్ బస్సు ట్రైనర్ కిరణ్ మాట్లాడుతూ ఏఐ ప్రాముఖ్యం, ఏఐ టెక్నాలజీ ఏవిధంగా ఉపయోగించి, ఏఐ టెక్నాలజీపై ఉపాధి అవకాశాలు తదితర అంశాలు గురించి తెలియజేశారు. కార్యక్రమంలో ప్లేస్మెంట్ ఆఫీసర్ ఎం.బాల కోటేశ్వరరావు, అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ డీ యోగేశ్వరరావు, విద్యార్థులు పాల్గొన్నారు.


ట్రైనర్ కిరణ్‌ను సత్కరిస్తున్న ప్రిన్సిపాల్ నాతాని వెంకటేశ్వర్లు తదితరులు

నల్ల బర్లీ పొగాకు సాగుపై నిషేధం

● రైతులకు అధికారుల అవగాహన


సమావేశంలో మాట్లాడుతున్న అధికారులు

వినుకొండ, సెప్టెంబరు 24(ఆంధ్రజ్యోతి): బ్లాక్ బర్లీ టుబాకో సాగుచేయటం నిషేధమని మండల అధికారులు సూచించారు. తహసీల్దార్ కార్యాలయంలో వీఆర్వోలు, విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్లు, విలేజ్ ఉద్యాన అసిస్టెంట్లకు సమావేశం బుధవారం నిర్వహించారు. వైట్‌బర్లీ వేసే రైతులు తప్పనిసరిగా కంపెనీ బాండ్ పొంది నిర్ణీత విస్తీర్ణంలో సాగుచేయాలన్నారు. ఎవరైనా బ్లాక్‌బర్లీ పొగాకు సాగుచేస్తే టాస్క్‌ఫోర్స్ అధికారులు పంటను తొలగిస్తారని హెచ్చరించారు. సమావేశంలో టాస్క్‌ఫోర్స్ కన్వీనర్, తహసీల్దార్ సురేష్, ఏవో జి.వరలక్ష్మి, ఉద్యాన అధికారి రసూల్ నబి, డాక్టర్ నాగేశ్వరరావు నాయక్‌లు పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రగతి గురించి ఆలోచించే వారెవ్వరూ వైసీపీలో ఉండరు

● ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు

నాదెండ్ల, సెప్టెంబరు 24 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రగతి గురించి ఆలోచించే వారెవ్వరూ వైసీపీలో ఉండరని ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. మండలంలోని గణపవరంలో వైసీపీకి చెందిన పాటిబండ్ల చినవీరయ్య, పెద వీరయ్య, దావీదు, సుమన్ తదితరుల ఆధ్వర్యంలో 25 కుటుంబాలు పుల్లారావు సమక్షంలో టీడీపీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అవినీతిపరులు, దోపిడీదారులకు మాత్రమే ఆ పార్టీలో స్థానం ఉందన్నారు. జగన్ లాంటి వారిని నమ్ముకుంటే ఎంతవారైనా కటకటాలపాలు కావాల్సిందేనన్నారు. పార్టీలు, వర్గాలకు అతీతంగా కూటమి ప్రభుత్వం సూపర్-6 పథకాలను అమలు చేస్తుందన్నారు. కార్యక్రమంలో మునిసిపల్ ఫ్లోర్ లీడర్ గంగా శ్రీనివాసరావు, సొసైటీ అధ్యక్షుడు పెంటాల శేషయ్య, అధ్యక్షుడు కెల్లంపల్లి అచ్చయ్య, మాజీ సర్పంచ్‌లు వీ హిమవంతరావు, పీ జాన్‌బాబు, డైరెక్టర్ కాట్రు శ్రీను, నాయకులు జే వెంకటేష్, కే శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.


టీడీపీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు

పంచాయతీరాజ్ అతిథి గృహం ప్రారంభం

చిలకలూరిపేట, సెప్టెంబరు 24(ఆంధ్రజ్యోతి): పట్టణంలోని, కేబీ రోడ్డులో రూ.2.5కోట్ల వ్యయంతో నిర్మించిన రాష్ట్ర పంచాయతీరాజ్ అతిథి గృహంను బుధవారం ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆయన 2014-19 మధ్య ఈ భవన నిర్మాణానికి నిధులు తెచ్చి పూర్తిచేస్తే, వైసీపీ హయాంలో శిలాఫలకాల మీద పేర్లు వేసుకోవడం తప్ప ఏమీ చేయలేదన్నారు. కార్యక్రమంలో మునిసిపల్ ఛైర్మన్ షేక్ రఫాని, మార్కెట్ యార్డు ఛైర్మన్ షేక్ కరిముల్లా, టీడీపీ నాయకులు నెల్లూరి సదాశివరావు, జవ్వాజి మదన్, సమద్ ఖాన్ పాల్గొన్నారు.

జ్వర బాధితులకు సకాలంలో చికిత్స అందించాలి

● జిల్లా లెప్రసీ, టీబీ, ఎయిడ్స్ ప్రోగ్రాం ఆఫీసర్ మురళీకృష్ణ


పీహెచ్‌సీలో రికార్డులు పరిశీలిస్తున్న మురళీకృష్ణ

శావల్యాపురం, సెప్టెంబరు 24(ఆంధ్రజ్యోతి): వర్షాకాలంలో ప్రజలకు సోకే విష జ్వరాలపై వైద్యసిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, సకాలంలో వారికి వైద్యచికిత్సలు అందించాలని జిల్లా లెప్రసీ, టీబీ, ఎయిడ్స్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ మురళీకృష్ణ తెలిపారు. శావల్యాపురం పీహెచ్‌సీని ఆయన బుధవారం తనిఖీ చేశారు. జ్వర బాధితులకు అందిస్తున్న చికిత్సలు, ఓపీల సంఖ్య, రక్త పరీక్షలు, రిపోర్టులను తనిఖీ చేశారు. స్వస్థనారీశక్తి పరివార్ అభయాన్ కార్యక్రమంలో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవన్నారు. జ్వరాలపై గ్రామాల్లో సర్వేచేయించాలన్నారు. వైద్య సిబ్బంది రోగులకు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. వైద్యాధికారి రావిపూడి రమ్య, సూపర్‌వైజర్ ఏడుకొండలు, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

పేకాట స్థావరంపై పోలీసుల దాడి

నాదెండ్ల, సెప్టెంబరు 24 (ఆంధ్రజ్యోతి): నాదెండ్ల గ్రామ పరిధిలో పేకాట స్థావరంపై నాదెండ్ల పోలీసులు దాడులు చేశారు. ఈ సందర్భంగా ఆరుగురిని అరెస్టుచేసి వారి నుంచి రూ.15,600 నగదును స్వాధీనం చేసుకున్నారు. నాదెండ్ల-లింగారావుపాలెం రహదారి సమీపంలో అట్టల ఫ్యాక్టరీ వద్ద షెడ్డులో కోత ముక్క జూదం ఆడుతున్నట్టు ఎస్ఐ పుల్లారావు తెలిపారు.

పోషకాహారంతోనే ఆరోగ్యం: ఎంపీపీ రాణి

నాదెండ్ల, సెప్టెంబరు 24(ఆంధ్రజ్యోతి): పోషకాహారం తీసుకుంటే ఆరోగ్యంగా ఉంటారని ఎంపీపీ టి.రాణి అన్నారు. తూబాడులో పోషణ మాసోత్సవాల్లో భాగంగా స్వస్థ నారీ సశక్త్ పరివార్ కార్యక్రమంలో ఐసీడీఎస్ ప్రాజెక్టు వారు అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా తల్లులు తీసుకోవాల్సిన పోషకాహారాలు, తల్లిపాల ప్రాముఖ్యతను డాక్టర్ జ్ఞానేశ్వరి వివరించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ కే.నిర్మల కృష్ణమాల, కార్యదర్శి సత్యనారాయణ, వీఆర్వో చిన బ్రహ్మయ్య, ఆరోగ్య సిబ్బంది రమణ కుమారి తదితరులు పాల్గొన్నారు.

వృత్తి శిక్షణ కోర్సులతో విద్యార్థులకు ఉపయోగం

నాదెండ్ల, వృత్తి శిక్షణ కోర్సులు విద్యార్థులకు భవిష్యత్తులో ఉపయోగపడతాయని హెచ్ఎం ఐ.కృష్ణానాయక్ అన్నారు. గణపవరం భద్రాచలం ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అదనపు శిక్షణ కార్యక్రమంలో భాగంగా వృత్తి శిక్షణను విద్యార్థులు ప్రారంభించారు. కార్యక్రమంలో శిక్షకులు సాయికృష్ణ, భరత్, ఉపాధ్యాయులు వీ శ్రీనివాసరావు, దివ్య జ్యోతి, రత్నరాజు తదితరులు పాల్గొన్నారు.

జాలాదిలో స్వస్థ్ నారీ అభియాన్

యడ్లపాడు, సెప్టెంబరు 24 (ఆంధ్రజ్యోతి): మండలంలోని జాలాది గ్రామ సచివాలయంలో స్వస్థ్ నారీ సశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమం బుధవారం జరిగింది. కార్యక్రమంలో 71మంది మహిళలకు క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు.బాలింతలు, గర్భిణులు, చిన్నారులకు ఆరోగ్యపరీక్షలు నిర్వహించి మందులు పంపిణీచేశారు. పీహెచ్ సీ వైద్యాధికారి డాక్టర్ భరద్వాజ, జిల్లా మలేరియా అధికారి రవిరత్నాకర్, సీహెచ్‌వో పున్నారావు, ఆరోగ్యసిబ్బంది పాల్గొన్నారు.